RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8

సంచిక (Issue) : 258 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

బుధవారం 25, జనవరి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## సవాళ్లను ఎదుర్కోవడంలో యువత ముందుండాలి



- చరిత్ర పురుషులను ఆదర్శంగా తీసుకోవాలి
- నేతాజీ జయంతి సందర్భంగా యువతతో మోడీ ఇంటరాక్షన్

**న్యూఢిల్లీ,జనవరి24(ప్రజామంటలు):** పరాక్రమ్ దివస్ సందర్భంగా పార్లమెంటులో నేతాజీ సుభాష్ చంద్రబోస్ గౌరవార్థంగా ఏర్పాటు చేసిన

మిగతా... 5లో

## కేసీఆర్ ప్రభుత్వాన్ని దించేదాకా విశ్రమించొద్దు...



- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం చేయాల్సిందే
- 317 జీవోను సవరణపై ఈనెల 30న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా
- సర్కార్ మెడలొంచేదాకా కేసీఆర్‌ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు
- 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా "భారత్"ను చూడబోతున్నాం
- 5 లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించిన కేసీఆర్
- మద్యం ద్వారా ఒక్క కుటుంబం సగటున ఏటా రూ.50 వేలు కేసీఆర్ కు చెల్లిస్తున్న తెలంగాణ ప్రజలు
- ఒక్కో కుటుంబంపై రూ.6లక్షల అప్పు గిఫ్ట్‌గా ఇస్తున్న కేసీఆర్
- ఇదే ఆఖరు పోరాటం... కేసీఆర్ ప్రభుత్వాన్ని దించేదాకా విశ్రమించొద్దు
- బీజేపీ ఆధ్వర్యంలో రామరాజ్యాన్ని ఏర్పాటు చేసే సమయం ఆసన్నమైంది
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు

**మహబూబ్‌నగర్,జనవరి24(ప్రజామంటలు):** బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కుటుంబ పాలన రాచరిక పాలన కొనసాగుతోందని, అందుకే రామరాజ్యం రావాలని ప్రజలు కోరుతున్నారని బండి సంజయ్ అన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, బిఆర్ఎస్‌ను వదిలించుకునేందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. దళితబంధు కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే అమలు చేస్తున్నారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అన్ని వర్గాలను నిర్వీర్యం చేసే పనిలో ఉన్నారని విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా 50 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ వేస్తామని మాయమాటలు చెప్పడమే తప్ప ఇప్పటి వరకూ ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్లు వేయలేదని దుయ్యబట్టారు. ధనికరాష్ట్రం 5లక్షల కోట్ల రూపాయల అప్పు రాష్ట్రంగా మార్చారని, కాళేశ్వరం పేరు మీదే లక్ష కోట్లు అప్పు చేశారని ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అధ్యక్షతన ప్రారంభమైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు రెండవ రోజు మంగళవారం కొనసాగాయి. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ జేపీ నడ్డా జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ఈ దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగిన బీజేపీ విజయ దుందుభి మోగిస్తోందని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ ప్రజా సంగ్రామ యాత్రలో టీఆర్ఎస్ , బీఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంపై ప్రజలందరిలో పూర్తి వ్యతిరేకత వ్యక్తమైందన్నారు. రాష్ట్రంలో ప్రజలు పూర్తి నిరాశ, నిస్పృహ, ఆందోళనలో ఉన్నారని, ప్రజల్లో ఆత్మవిశ్వాసం, భరోసా కల్పించే పార్టీ బీజేపీ అని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. అన్ని వర్గాలు, ప్రతిపక్ష పార్టీలను అణిచివేయలన్నదే బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతమని, రాష్ట్రంలో మార్పు జరగాల్సిందేనని

మిగతా... 2లో



## ఎన్నికల సమయంలోనే ఉద్యోగాల ప్రకటన

- ఉద్యోగుల జీతాలకు నెలనెలా కటకటే
- రాష్ట్రాన్ని దివాళా తీయించిన సిఎం కెసిఆర్
- ఒక్కో కుటుంబంపై ఆరు లక్షల అప్పు: బండి

**మహబూబ్‌నగర్,జనవరి24(ప్రజామంటలు):** అసెంబ్లీ సమావేశాలు, ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఉద్యోగాలు

మిగతా... 2లో



## పనిమంతులకే మళ్లీ పట్టం కట్టండి

- బిఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించాల్సిందే
- పాలమూరుకు జాతీయ హోదా ఇవ్వాలి
- నారాయణపేట సభలో కెటిఆర్ పిలుపు

**నారాయణపేట,జనవరి24(ప్రజామంటలు):** ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పనిమంతులకు పట్టం కట్టండి.. కేసీఆర్ నాయకత్వంలో తిరిగి హ్యాట్రిక్ కొట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రగతి నివేదన సభలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. పాలమూరు ఎత్తిపోతలకు కేంద్రం అడ్డుపడ్డా కూడా ఆ పని పూర్తి చేసి ఈ ప్రాంత రైతులకు నీళ్లు అందించే బాధ్యత కచ్చితంగా కేసీఆర్ ప్రభుత్వానిదే అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇందులో ఎవరికి ఎలాంటి అనుమానం అవసరం లేదు. అవసరమైతే న్యాయపోరాటం చేద్దాం. ప్రజాకోర్టులో తేల్చుకుందాం అని కేటీఆర్ చెప్పారు. వీళ్లందరిని మట్టి కరిపించి, 2024లో కేంద్రంలో మనకు అనుకూలంగా వచ్చే ప్రభుత్వాన్ని తెచ్చుకుందాం. రైతు, పేద వ్యతిరేకులను, మతం పేరిట పంచాయితీ పెట్టి.. నాశనం చేసే వారిని తిప్పితిప్పి కొడుదాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు. పాలమూరు-రంగారెడ్డికి కేంద్రం జాతీయ హోదా ఇవ్వాలని తెలంగాణ మంత్రి కేటీఆర్ కోరారు. కొన్ని గ్రామాల కోసం కర్ణాటక, మహారాష్ట్ర ప్రజలు కొట్టుకుంటున్నారని, వాళ్లనే ఆపలేని మోదీ రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపారా? అని కేటీఆర్ ప్రశ్నించారు. కేంద్రం వైఖరితో రైతుల ఆదాయం కాదు.. వారి కష్టాలు, పెట్టుబడి రెట్టింపు అయ్యిందని మంత్రి కేటీఆర్ తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు మహబూబ్‌నగర్‌లో జరుగుతున్నాయని తెలిసింది. అక్కడ సొల్లు పురాణం మాట్లాడుతున్నారు. నారాయణపేట వేదికగా డిమాండ్ చేస్తున్నా...రాష్ట్రం ఏర్పడి ఎనిమిదిన్నర సంవత్సరాలు దాటి పోయింది. ఎప్పుడైనా అన్నదమ్ముళ్లు వేరుపడితే ఆస్తిపంపకాలు చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుంది. తెలుగు రాష్ట్రాలురెండు అయ్యాయి. రాష్ట్రం వేరు పడక ముందు 811 టీఎంసీల వాటా మనకు ఉందని ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చింది. ట్రిబ్యునల్‌కు లేఖ రాసేందుకు కేంద్రానికి, మోదీకి సమయం దొరకడం లేదట. పంచాయితీని సెటిల్ చేసే ఉద్దేశం వారికి లేదు. ఎందుకంటే పాలమూరు ఎండాలి. ఎండితేనే కడుపు మండి ఉన్న ప్రభుత్వం మీద తిరగబడి మాకు అవకాశం ఇస్తారనే దురాలోచనతో ఉన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు వీటి కోసం తెలంగాణ ఉద్యమం జరిగింది. 95 శాతం లోకల్ రిజర్వేషన్లు తీసుకొచ్చి 2 లక్షల 20 వేల మందికి ఉద్యోగాలు కల్పించాం. అదే విధంగా నిధుల విషయంలో భారీగా విడుదల చేస్తున్నాం. తెలంగాణ రాకముందు

మిగతా... 2లో



## మోడీ హయాంలో వంద లక్షల కోట్ల అప్పులు

- కార్పొరేట్లకు రూ.12 లక్షల కోట్ల రుణ మాఫీ
- అబద్ధమని రుజువు చేస్తే మంత్రి పదవికి రాజీనామా
- మోడీ తీరుపై మండిపడ్డ మంత్రి కెటిఆర్

**నారాయణ పేట,జనవరి24(ప్రజామంటలు):** ప్రధానిమోదీ కార్పొరేట్లకు రూ.12 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేశాడని, ఇది నిజమో కాదో చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్

మిగతా... 2లో

## కొండగట్టు నాకు సెంటిమెంట్ తెలంగాణలో పోటీ చేస్తాను

- జనసేన అధినేత పవన్ కళ్యాణ్..
- కొండగట్టులో జనసేనానీ ప్రచార రథం ప్రత్యేక పూజలు

**కొండగట్టు, జనవరి 24 (ప్రజా మంటలు):** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎన్నికలపై సంచలన కామెంట్స్ చేశారు. పొత్తులపై ఎన్నికల సమయంలోనే నిర్ణయం తీసుకుంటానని స్పష్టం చేశారు. ఓట్లు చీలకూడదన్నదే తన అభిప్రాయమన్న ఆయన, పొత్తులు కుదరకపోతే ఒంటరిగా ఎన్నికల బరిలో దిగుతామని స్పష్టం చేశారు. వైసీపీపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోందని చెప్పారు. కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకుని వారహికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అభిమానులను ఉద్దేశించి పవన్ మాట్లాడారు. తెలంగాణ తనకు పునర్జన్మనిచ్చిందని చెప్పారు. భవిష్యత్ తరాల కోసం జనసేన తెలంగాణలోనూ పోటీ చేస్తుందని, సామాన్యులకు అండగా ఉంటుందని చెప్పారు. తెలంగాణ కళాకారుల రగిలించిన చైతన్యమే తన పోరాటానికి స్ఫూర్తి అని పవన్ అన్నారు. తుది శ్వాస వరకు తెలుగు రాష్ట్రాల ఐక్యత కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు. దుష్ట శిక్షణ కోసం అమ్మవారి పేరైన వారాహిని తన వాహనానికి పెట్టానని అన్నారు. జై తెలంగాణ నినాదంతో పవన్ తన ప్రసంగాన్ని ముగించారు



**వారాహి ప్రచార రతానికి ప్రత్యేక పూజలు**

వారాహిపై జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ కొండగట్టులోని

మిగతా... 2లో



## ధర్మపురి నరసింహ స్వామిని దర్శించుకొన్న పవన్ కళ్యాణ్

**ధర్మపురి జనవరి 24 (ప్రజా మంటలు):** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కొండగట్టు అనజనేయ స్వామి దర్శనం తరువాత ధర్మపురిలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అశేష ప్రజల, అభిమానుల మధ్యలో సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో పవన్ కళ్యాణ్‌కు ఆలయ పూజారులు పూర్ణకుంభ స్వాగతం పలికి, శేష వస్త్రాలల్తో సన్మానం చేశారు. రాబోయే ఎన్నికలకు ముందే 108

మిగతా... 2లో



## సచివాలయం ప్రారంభోత్సవం

రెండు గంటలపాటు సచివాలయంలో సిఎం కెసిఆర్


నిర్మానాలను క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు

గదులు, ఫైర్ సిస్టమ్, పార్కింగ్ ఏరియాలు పరిశీలన


**హైదరాబాద్,జనవరి24(ప్రజామంటలు):** తుది దశకు చేరుకున్న తెలంగాణ నూతన సచివాలయం నిర్మాణ పనులను ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం పరిశీలించారు. మంత్రులు,అధికారులతో కలసి అణువణువూ పరిశీలించారు. మధ్యాహ్నం ప్రగతి భవన్ నుంచి కొత్త సెక్రటేరియట్‌కు వెళ్లిన కేసీఆర్.. దాదాపు 2 గంటలకు పైగా పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంజినీర్లకు, వర్క్

మిగతా... 2లో

## ప్రజానాడి







## కేరళ రాష్ట్రంలో కొత్తగా నోరో వైరస్

- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన వైద్యులు

**కొచ్చి,జనవరి24(ప్రజామంటలు)** కేరళ రాష్ట్రంలో కొత్తగా నోరో వైరస్ వెలుగు చూసింది. కక్కనాడ్ పట్టణంలోని ఓ ప్రైవేటు స్కూలుకు చెందిన 62 మంది విద్యార్థుల్లో వాంతులు,

మిగతా... 2లో



## కాశ్మీర్‌లో కొనసాగుతున్న జోడో యాత్ర

రాహుల్‌తో కలసి నడిచిన నటి ఊర్మిళ

**జమ్ము,జనవరి24(ప్రజామంటలు):** కాశ్మీర్లో రాహుల్ జోడోయాత్ర కొనసాగుతోంది. అలనాటి అందాల నటి, రాజకీయ నాయకురాలు ఊర్మిళ మతోండ్కర్ (48) మంగళవారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న భారత్

మిగతా... 2లో

## పర్యాటక కేంద్రంగా రంగనాయక సాగర్

- కాళేశ్వరం నీటితో పంట పొలాలకు నీరు
- కళ్లున్నా చూడలేకపోతున్న కాంగ్రెస్, బిజెపి
- రోడ్డు విస్తరణ పనులకు మంత్రి హరీశ శంకుస్థాపన



**సిద్ధిపేట,జనవరి24(ప్రజామంటలు):** రంగనాయక్ సాగర్ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఆర్థిక మంత్రి హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరం ఫలిత మేంటో గ్రామాలకు వచ్చి పారే నీళ్లను చూస్తే తెలు స్తుందని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు కాళే శ్వరం నీళ్లతో ఎకరం భూమి పారలేదని మాట్లాడుతున్నారని, ప్రతిపక్ష

మిగతా... 2లో

# కొండగట్టు నాకు సెంటిమెంట్.. తెలంగాణలో పోటీ చేస్తాను



**మొదటి పేజీ తరువాయి..**

ఆంజనేయ స్వామి సన్నిధిలో ఇవాళ ఎన్నికల ప్రచారం రథం "వారాహి" వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ కొండగట్టులోని ఆంజనేయ స్వామి సన్నిధిలో ఇవాళ ఎన్నికల ప్రచారం రథం "వారాహి" వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవన్ కొండగొట్టుకు వచ్చినట్లు తెలియడంతో ఆయనను చూసేందుకు అభిమానులు, జనసేన కార్యకర్తలు భారీగా ఆలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పవన్ జనసేన అభిమానులను, కార్యకర్తలను ఉద్దేశించి పూజ అనంతరం తొలిసారిగా ఎన్నికల ప్రచార రథం వారాహి వాహనం పైకెక్కి ప్రసంగించారు. కొండగట్టు ఆలయం తనకు సెంటిమెంట్ అని. ముఖ్యమైన ఏ కార్యక్రమమైన ఇక్కడి నుండి ప్రారంభిస్తానని తెలిపారు. కొండగట్టు ఆంజన్న గతంలో తనకు పునర్జన్మ ప్రసాదించారని పవన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇక, పవన్ను చూసేందుకు అభిమానులు భారీగా రావడంతో కొండగట్టు వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాగా, తొలిసారి వారాహి వాహనం పై నుండి ప్రసంగించిన పవన్ ను చూసి 'ఆంజనేయుడి సన్నిధిలో వారాహి వాహనంపై హనుమంతుడిని తలపిస్తున్నావ్ అన్నా' అంటూ అభిమానులు మురిసిపోతున్నారు.



**జగిత్యాల జిల్లాలో పవన్ కళ్యాణ్ పర్యటనలో అపశృతి**
**ధర్మపురి నుంచి హైదరాబాద్ తిరిగి వెళుతున్న పవన్ కళ్యాణ్ కాన్వాయ్‌ని ఫాలో అయిన పవన్ అభిమానులు... వెల్గటూర్ మం. కిషన్ రావుపేట వద్ద రోడ్డు ప్రమాదం, యువకుడి మృతి... ముగ్గురికి తీవ్ర గాయాలు**



# సచివాలయం ఫిబ్రవరి 17న ప్రారంభోత్సవం

**మొదటి పేజీ తరువాయి..**

ఏజెన్సీలకు కేసీఆర్ పలు సూచనలు చేశారు. సచివాలయంలోని అన్ని గదులను పరిశీలిస్తూ కలియతిరిగారు. సచివాలయం లోని సౌకర్యాలను, తదితర వివరాలను కేసీఆర్‌కు మంత్రి ప్రశాంత్ రెడ్డి వివరించారు. తుది నిర్మాణాలకు వాడుతున్న సిమెంట్ తదితర నాణ్యతా అంశాలపై సీఎం ఆరా తీశారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న వసతులను సీఎం పరిశీలించారు. పార్కింగ్ ఏరియాను కూడా కేసీఆర్ సందర్శించారు. సిగ్నల్ బూస్టింగ్ సిస్టమ్, ఫైర్ ఫైటింగ్ సిస్టమ్‌ను పరిశీలించారు. ప్రీమియం మార్బుల్, స్టోనింగ్, వుడ్ వర్కులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రానైట్, మార్బుల్ ఫ్లోరింగ్, లిఫ్టుల పనుల తీరును కేసీఆర్ అడిగి తెలుసుకున్నారు. సచివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్ట్రీట్ లైట్లను పరిశీలించారు. ల్యాండ్ స్కేప్, సివరేజ్, రెడ్ సాండ్ స్టోన్, ‌‌‌‌‌గ్ర, ఎలక్ట్రికల్ వర్క్, ఎర్ పనులపై ఇంజినీర్లు, మంత్రి ప్రశాంత్ రెడ్డికి సీఎం కేసీఆర్ పలు సూచనలు చేశారు. నూతనంగా నిర్మించిన తెలంగాణ సచివాలయ భవన ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైన విషయం విదితమే. ఫిబ్రవరి 17న ఉదయం 11:30 నుంచి 12:30 గంటల మధ్య ముఖ్యమంత్రి కేసీఆర్.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయ భవనాన్ని ప్రారంభించనున్నారు. ప్రారంభోత్సవానికి ముందు వాస్తుపూజ, చండీ యాగం, సుదర్శనయాగం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి తమిళనాడు సీఎం స్టాలిన్, ఝార్కండ్ సీఎం హేమంత్ సోరెన్, బీహార్ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్, బీఆర్ అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్, ఇతర రాష్ట్రాల నుంచి పలువురు ప్రముఖులు కూడా హాజరుకానున్నారు. సచివాలయం ప్రారంభం తర్వాత పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు.



# సవాళ్లను ఎదుర్కోవడంలో యువత ముందుండాలి

**మొదటి పేజీ తరువాయి..**

కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యువతీ, యువకులతో ప్రత్యేకంగా సంభాషించారు. నో యువర్ లీడర్ కార్యక్రమానికి ఎంపికైన 81 మంది యువతీ, యువకులతో ప్రధాని మోడీ.. ఆయన నివాసంలో మాట్లాడి.. పలు విషయాలపై దిశానిర్దేశం చేశారు. యువతీ, యువకులతో జరిపిన సంభాషణలో ప్రధానమంత్రి మోడీ.. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితంలోని వివిధ అంశాలను, ఆయన నుంచి మనం ఏమి నేర్చుకోవచ్చు అనే విషయాలను చర్చించారు. ఈ సందర్భంగా మోడీ యువతకు ఓ సలహా కూడా ఇచ్చారు. తమ జీవితంలో ఎలాంటి సవాళ్లను ఎదుర్కొన్నారో, ఆ సవాళ్లను ఎలా అధిగమించారో తెలుసుకోవడానికి చారిత్రక వ్యక్తుల జీవిత చరిత్రలను చదవాలని మోడీ సూచించారు. గొప్ప వ్యక్తుల జీవితంపై అవగాహనతో ఉండాలని సూచించారు. ఇదే సమయంలో, భిన్నత్వంలో ఏకత్వం అంటే ఏమిటో యువతీ, యువకులు ప్రధానికి చెప్పారు. ఈ కార్యక్రమానికి అవకాశం కోసం దేశంలోని నలుమూలల నుంచి ఎంతో మంది హాజరయ్యారని.. కొంతమందికే ప్రధానితో సంభాషించే అవకాశం లభించిందని తెలిపారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో కూర్చునే అపూర్వ అవకాశం, ప్రధానిని కలిసే అవకాశం లభించినందుకు ఎంతో ఆనందంగా ఉందంటూ యువతీ, యువకులు ప్రధానితో పంచుకున్నారు.

## కేసీఆర్ ప్రభుత్వాన్ని దించేదాకా విశ్రమించొద్దు...

**మొదటి పేజీ తరువాయి..**

ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంపై, ఆయన కుటుంబం పై రాష్ట్ర ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ప్రజాసంగ్రామ యాత్రలో స్పష్టమైందని బండి సంజయ్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 విడతల్లో చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింద న్నారు. పాదయాత్రను ప్రధాని మోడీ అభినందించడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ పరిస్థితుల్లో మహబూబ్‌నగర్‌లో నిర్వహిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలను రాష్ట్ర ప్రజలు ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్నారని, బీజేపీ ఏ నిర్ణయం తీసుకోబోతుందని ఆలోచిస్తున్నారని వ్యాఖ్యానిం చారు. తమకోసం రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అని ప్రజలందరూ అనుకుంటున్నారని, మార్పు జరగాలని కోరుకుంటున్నారని, బీజేపీకి అవకాశం కల్పించాలని భావిస్తున్నారని బండి సంజయ్ చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కుటుంబ పాలన, అవినీతి పాలన, రాజకార్ల పాలన కొనసాగుతుండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బండి సంజయ్ ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం నిలబడాలంటే బీజేపీ అధికారంలోకి వస్తేనే జరుగుతుందని, ప్రజా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో అవినీతి ఏ విధంగా జరుగుతుందో ప్రజలందరూ గుర్తించాలని కోరారు. అన్ని వర్గాలను కేసీఆర్ అణిచివేస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నించేవారిని, మీడియా ప్రతినిధులను, కళాకారులను, ప్రజాసంఘాలను, ప్రతిపక్ష నాయ కులను అణిచివేస్తున్నారని, చివరకు ప్రభుత్వానికి వినతిపత్రం ఇచ్చే వారిని కూడా అణిచివేసే ధరోణి కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ హామీలను కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ నెరవేర్చలేదంటూ బండి సంజయ్ మండి పడ్డారు. దళితులను ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి చేయలేదన్నారు. దళిత బంధు దళితులకు ఇవ్వకుండా.. కేవలం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే దళితబంధు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆచరణ కాని హామీలు ఇచ్చేందుకు, రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్నారని బండి సంజయ్ ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాల్లో సంక్షేమ పథకాలు, హామీల గురించి చర్చ జరగదని అన్నారు. కొత్తకొత్త సంక్షేమ పథకాల పేర్లు చెప్పి.. లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెడుతారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ తీరును ప్రజలందరికీ వివరించాలని పార్టీ శ్రేణులకు బండి సంజయ్ పిలుపునిచ్చారు. గవర్నర్ ప్రసంగం లేకుండానే బడ్జెట్ సమావేశాలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందంటూ మండిపడ్డారు. గవర్నర్ వ్యవస్థను కించపరిచే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులు స్వేచ్ఛగా పని చేసే పరిస్థితి కూడా లేదని చివరకు కోర్టు ఆదేశాలను కూడా కేసీఆర్ పట్టించుకోవడం లేదని అన్నారు. ఖమ్మంలో నిర్వహించిన బీఆర్ఎస్ సభపైనా బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పార్టీకి జాతీయత లేదని... జాతీయ ప్రణాళిక అసలే లేదని ఆరోపించారు. బహిరంగ సభకు వచ్చిన వారు చెల్లని రూపాయలుగా మిగిలిన వాళ్లే అంటూ వ్యాఖ్యానించారు. కేవలం ప్రధాని నరేంద్ర మోడీని తిట్టేందుకే బహిరంగ సభ నిర్వహించారని రాష్ట్ర ప్రభుత్వంపై బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ గార్డెన్ లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలను నిర్వహిస్తున్నారు. ముందుగా బీజేపీ జెండా ఎగురవేశారు. ఆ తర్వాత జ్యోతి ప్రజ్వలన చేశారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు బీజేపీ రాష్ట్ర ఇన్ చార్జ్ సునీల్ బన్సల్, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్, జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యేలు ఈటెల రాజేందర్, రఘునందన్ రావు, సీనియర్ నాయకులు విజయశాంతి, పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, మాజీ మంత్రి విజయరామారావు, ఔ÷ూ ప్రభాకర్, చింతల రాంచంద్రారెడ్డి, జీవితా రాజశేఖర్, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు వీరబ్రహ్మాచారి హాజరయ్యారు.

## మోడీ హయాంలో వంద లక్షల కోట్ల అప్పులు

**మొదటి పేజీ తరువాయి..**

కేటీఆర్ మరోసారి బీజేపీ నాయకులకు సవాల్ విసిరారు. తాను చెప్పింది అబద్ధమని తేలితే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని కేటీఆర్ సవాల్ విసిరారు. ఒక వేళ వాస్తవమైతే బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రగతి నివేదన సభలో కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. అభివృద్ధి పనులతో మనం నాగరికం వైపు పోతుంటే.. బీజేపీ నాయకులు మాత్రం అనాగరికం వైపు వెళ్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతూ, దగ్బులాజీ డైలాగులు కొడుతూ విధ్వంసకర వాతావరణాన్ని సృష్టిస్తున్నారు అని నిప్పులు చెరిగారు. దయచేసి ఆలోచించండి. ఆగం కాకండి. కేసీఆర్ అప్పుల పాలు చేసిండు అని ఒకడు అంటుండు. నేను చెప్పేది తప్పు అయితే వాళ్లు వేసే ఏ శిక్షకైనా సిద్ధం. బడ్జెట్‌లో కేంద్రం చెప్పిందే నేను చెప్తున్నాను. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ఈ దేశానికి ఇప్పటి వరకు 14 మంది ప్రధానులు పని చేశారు. వారు చేసిన అప్పు రూ. 56 లక్షల కోట్లు. మోదీ ప్రధాని అయ్యాక చేసిన అప్పు.. రూ. 100 లక్షల కోట్లు. దేశంలో పుట్టే ప్రతి బిడ్డ మీద రూ. లక్షా 25 వేల అప్పు మోపుతున్నది మోదీ కాదా? అని ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్ మీద అదనంగా సెస్సులు వేసి రూ. 30 లక్షల కోట్లను మోదీ వసూలు చేసిండు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజల నోట్లో మట్టి కొడుతున్న కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర బీజేపీ నాయకులపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. పాలమూరు ఎంపీ నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీ చేయాలని బీజేపీ నాయకులు అంటున్నారు. అసలు ఏ ముఖం పెట్టుకుని పాలమూరులో ఓట్లు అడుగుతవు అని మోదీని ఉద్దేశించి కేటీఆర్ ఘాటుగా స్పందించారు. పాలమూరు -రంగారెడ్డి పథకానికి మోకాలడ్డు పెట్టినందుకా? కృష్ణా జలాల్లో నీటి వాటాలు తేల్చనందుకు ఓటు వేయాలా..? మా పాలమూరు జిల్లా ప్రజల నోట్లో మట్టి కొట్టే ప్రయత్నం చేస్తున్నందుకు ఓటు వేయాల్నా? అని కేటీఆర్ నిలదీశారు. ఇక మోదీ దేవుడు అని ఒకాయన అంటుంటుండు. ఆయన ఎవరికి దేవుడు అని కేటీఆర్ ప్రశ్నించారు. సిలిండర్ రేటు పెంచి కట్టెల పొయ్యి దిక్కు చేసినందుకు ఆడబిడ్డలకు మోదీ దేవుడా? పెట్రోల్ రేట్ పెంచినందుకు మోదీ దేవుడా..? ధరల పెరుగుదలకు కారణం ఎవరు.. మోదీ కాదా..? అని కేటీఆర్ మండిపడ్డారు. రైతులపై ఆదాయపు పన్ను విధించేందుకు కేంద్రం ఆలోచిస్తుందని కేటీఆర్ తెలిపారు. ప్రధాని మోదీ ఆర్థిక సలహాదారు వివేక్ దేబ్‌రాయ్ ఒక పత్రికలో వ్యాసం రాశారు. ఈ దేశంలో రైతుల ఆదాయం రెట్టింపు అయిపోయింది. డబుల్ ఇంజిన్ పాలనలో రైతుల ఆదాయం డబుల్ అయింది. ఇక రైతులపై ఆదాయపు పన్ను వేయాలని ఆయన రాసుకొచ్చారు.

ఇంత దుర్మార్గపు ఆలోచన చేస్తున్న ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం అని నిప్పులు చెరిగారు. ఈ విషయాన్ని రాసిన వ్యక్తి అల్లాటప్పా వ్యక్తి కాదు. ప్రధానికి పెద్దదిక్కుగా ఉన్న ఆర్థిక సలహాదారే రాసిండు అని కేటీఆర్ వివరించారు. ఆదాయమే లేదని ఏడుస్తుంటే.. రైతు మీద ఆదాయపు పన్ను వేస్తడంట. దయచేసి రైతన్నలు ఆలోచించాలి అని కేటీఆర్ సూచించారు.

## పనిమంతులకే మళ్లీ పట్టం కట్టండి

**మొదటి పేజీ తరువాయి..**

వ్యవసాయం ఎలా ఉండేది. ఇప్పుడు ఎలా ఉందనే విషయాన్ని ఆలోచించాలని కెటిఆర్ అన్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకానికి కాంగ్రెస్, బీజేపీ నాయకులు అడ్డుకట్ట వేసినప్పటికీ, కోర్టుల్లో కేసులు వేసినప్పటికీ నీళ్ల పంపకాలను తేల్చకపోయినప్పటికీ 11 లక్షల ఎకరాలకు నీళ్లు అందించాం అని కేటీఆర్ తెలిపారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని కేటీఆర్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై కేంద్రానికి ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా, లేఖలు రాసిన స్పందన లేదన్నారు. దున్నపోతు మీద వాన పడ్డట్టే తప్ప స్పందన లేదు. మీకు చిత్తశుద్ధి ఉంటే.. మహబూబ్‌నగర్ జిల్లా మీద ప్రేమ ఉంటే.. పాలమూరులో నిర్వహిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో తీర్మానం చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం కోరుతున్న విధంగానే 500 టీఎంసీల కేటాయించాలని మోదీని డిమాండ్ చేస్తూ తీర్మానం చేయండి. దమ్ము, తెగువ ఉంటే ఆ తీర్మానం చేసి మీ చిత్తశుద్ధి రుజువు చేసుకోండి అని సవాల్ విసిరారు. కేసీఆర్‌ను విమర్శించడం కాదు. పాలూమరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయో హోదా ఇవ్వాలని మోదీని డిమాండ్ చేయండి అని కేటీఆర్ అన్నారు.

## ఎన్నికల సమయంలోనే ఉద్యోగాల ప్రకటన

**మొదటి పేజీ తరువాయి..**

ఇస్తామని మభ్యపెట్టి రాష్ట్ర ప్రజలను కేసీఆర్ మోసం చేస్తున్నారని బండి సంజయ్ మండిపడ్డారు. బీజేపీ పోరాటం వల్లే రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చి.. టీచర్ల బదిలీలు, ప్రమోషన్లకు ఒకే చెప్పిందని అన్నారు. కేసీఆర్ సర్కారు ఇప్పటికీ టీచర్లకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ ఇవ్వడం లేదని, ప్రభుత్వ ఉద్యోగులకు సరైన సమయానికి జీతాలు చెల్లించడం లేదని మండి పడ్డారు. ఉద్యోగులకు బకాయి ఉన్న 3 డీఏలకుగానూ ఒక డీఏ మాత్రమే ఇస్తానని కేసీఆర్ చెబుతున్నారంటూ మండిపడ్డారు. దీనంతటికీ కారణం రాష్ట్రం దివాళ తీయడమేనని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైందని, ధనిక రాష్ట్రాన్ని అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 5 లక్షలకు కోట్లపైగా అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు. ప్రతి ఏటా కేవలం మద్యం అమ్మకాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 40 వేల కోట్ల ఆదాయం వస్తోందని, తెలంగాణ రాకముందు అది కేవలం రూ. 10వేల కోట్లు మాత్రమేనని బండి చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం నుంచి సర్కారుకు దాదాపు రూ. 50 వేల ఆదాయం సమకూరుతోందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అప్పుల వల్ల ప్రతి కుటుంబంపై రూ. 6 లక్షల అప్పు ఉందని ఇప్పుడు వాటిని తీర్చే పరిస్థితి కూడా లేదని వాపోయారు. రాష్ట్రానికి తంత్రి పాత్ర పోషించాల్సిన సీఎం కేసీఆర్ అప్పుల మీద అప్పులు చేసి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని, మరోసారి అధికారం ఇస్తే మళ్లీ రూ. 5 లక్షల కోట్ల అప్పు చేస్తారని మండిపడ్డారు. కేవలం కాళేశ్వరం ప్రాజెక్టు పేరుపై లక్ష కోట్లు అప్పు చేసిండు. ఇంకా రూ. 4 లక్షల కోట్ల అప్పు దేని కోసం చేశారని బండి సంజయ్ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ దేశాన్ని పొగిడినా ఆ దేశం పరిస్థితి చిన్నాభిన్న మవుతోందని బండి సంజయ్ సెటైర్ వేశారు. శ్రీలంక, పాకిస్తాన్ లో ఏ మాత్రం పరిస్థితులు బాగోలేవని, పొరుగుదేశంలో పిండి కోసం ప్రజలు కొట్లాడుకునే పరిస్థితి ఉందన్నారు. అందుకే కేసీఆర్ భారతదేశాన్ని ఎప్పుడు పొగడొద్దని జనం కోరుకుంటున్నారని బండి సంజయ్ అన్నారు.

## కాశ్మీర్‌లో కొనసాగుతున్న జోడో యాత్ర

**మొదటి పేజీ తరువాయి..**

జోడో యాత్రలో పాల్గొన్నారు. ప్రస్తుతం శివసేనలో ఉన్న ఆమె.. ఈ ఉదయం 8 గంటలకు నగ్రోటా జిల్లాలోని గారిసన్ పట్టణంలో భారత్ జోడో యాత్ర మొదలైన కాసేపటికే వచ్చి కలిశారు. రాహుల్‌గాంధీతో కలిసి నడిచారు. ఈ సందర్భంగా ఆమె రాహుల్‌గాంధీతో చాలాసేపు మాట్లాడుతూ కనిపించారు. ఊర్మిళ క్రీమ్ కలర్లో ఉన్న కశ్మీరి ఫెరాన్ ధరించడంతోపాటు తలకు బీనీ క్యాప్ పెట్టుకుని యాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కశ్మీరి ఫెరాన్ వదులుగా ఉండే కశ్మీరీల సంప్రదాయ వస్త్రం. ఊర్మిళ మతోండ్కర్‌తోపాటు ప్రముఖ రచయిత పెరుమాల్ మురుగన్, జమ్ముకశ్మీర్ కాంగ్రెస్ అధ్యక్షుడు వికార్ రసూల్ వాని, మాజీ మంత్రి అబ్దుల్ హమీద్ కర్రా కూడా రాహుల్‌గాంధీతోపాటు యాత్రలో పాల్గొన్నారు. భారత్ జోడో యాత్ర గత సెప్టెంబర్ 7న తమిళానాడులోని కన్యాకుమారిలో ప్రారంభమైంది. అక్కడి నుంచి కేరళ, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల మీదుగా ఈ నెల 23న జమ్ము సిటీకి చేరుకుంది. ఈ నెల 30న కశ్మీర్‌లో యాత్ర ముగియనుంది. అదేరోజు శ్రీనగర్‌లోని షేర్-ఎ-కశ్మీర్ క్రికెట్ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగసభను నిర్వహించనుంది.

## పర్యాటక కేంద్రంగా రంగనాయక సాగర్

**మొదటి పేజీ తరువాయి..**

నేతలు రైతుల పంట పొలాల్లో నీరు పారుతుంటే వారికి కండ్లు ఉండి చూడలేకపోతున్నారని విమర్శించారు. సిద్ధిపేట పట్టణ శివారు ఎల్లమ్మ ఆలయం వద్ద నుంచి ఇల్లంతకుంట రోడ్డు విస్తరించను న్నారు. మొదటి విడుతలో రూ. 66కోట్ల వ్యయంతో మొదటి విడతగా సిద్ధిపేట నుంచి చిన్నకోడూరు వరకు 10 నాలుగు లైన్ల రహదారి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అలాగే రంగనాయక్ సాగర్ నుంచి ఎడమ కాలువ ద్వారా పంట పొలాలకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. నిత్యం ట్రాఫిక్ పెరుగుతున్న దృష్ట్యా ప్రజా సౌకర్యార్థం రహదారి విస్తరణ చేపడుతున్నామన్నారు. సిద్ధిపేట చుట్టూ నలువైపులా నాలుగు లైన్ల రహదారి పనులు జరుగు తున్నాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేక ఇవన్నీ జరుగుతున్నాయన్నారు. రంగనాయక సాగర్ నుంచి నీరు వదలాలని రైతుల కోరిక మేరకు నీరు వదులుతున్నామన్నారు. సీఎం కేసీఆర్ రైతుల పంటలకు నీళ్లు అందించాలని తమకు అవకాశం ఇచ్చారన్న మంత్రి.. చివరి రైతు వరకూ నీరు అందించేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఎడమ కాలువ ద్వారా ఎడమ కాలువ ద్వారా మొదటి విడత 100 క్యూసెక్కులు, రెండో విడతలో 300 క్యూసెక్కులు విడుదల చేయనున్నారు. నారాయణరావుపేట, చిన్నకోడూర్ మండలాల్లోని పలు గ్రామాలు కలుపుకుని మొత్తం 512 క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. నారాయణరావుపేట మండలం పరిధిలో చెరువులు, చెక్ డ్యాములు, కుంటలు, వాగులు, వంకల ద్వారా 2,840 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనున్నదని చెప్పారు. రంగనాయక సాగర్ ఎడమ కాలువ కింద నారాయణరావుపేట, చిన్నకోడూర్ మండలాలు కలుపుకుని ప్రధాన కాలువ, డిస్ట్రిబ్యూటరీ కెనాల్ పూర్తయినట్లు, మైనర్ కెనాల్, సబ్ మైనర్ కెనాల్, పంట కాల్వల ద్వారా మొత్తం 70వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించనున్నట్లు మంత్రి వివరించారు. ఇటీవల పలు గ్రామాల రైతులు మంత్రిని కోరిన దరిమిలా చెరువులు, కుంటలు, వాగులు, వంకలను గోదావరి జలాలను విడుదల చేయాలని ఆయా గ్రామ రైతుల కోరిక మేరకు ఆ నీటిని విడుదల చేస్తున్నట్లు మంత్రి హరీశ్ తెలిపారు.

## కేరళ రాష్ట్రంలో కొత్తగా నోరో వైరస్

**మొదటి పేజీ తరువాయి..**

డయేరియా లక్షణాలు బయటపడ్డాయి. పాఠశాలలో 1,2వ తరగతులు చదువుతున్న విద్యార్థుల నుంచి శాంపిళ్లను సేకరించి పరీక్ష కోసం లాబోరేటరీకి పంపించామని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి చెప్పారు. పాఠశాల తరగతి గదులతోపాటు టాయ్ లెట్లలో ఇన్ఫెక్షన్ వెలుగు చూసింది. పాఠశాల విద్యార్థులకు నోరో వైరస్ సోకడంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. నోరో వైరస్ నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు రక్షిత మంచినీటిని అందించాలని నిర్ణయించారు. నోరో వైరస్ లక్షణాలు డయేరియా, వాంతులు, స్వల్ప జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులతో పిల్లలు బాధపడుతున్నారు. కలుషితమైన నీరు, ఆహారం వల్ల నోరో వైరస్ వ్యాప్తి చెందుతుందని వైద్యాధికారులు చెప్పారు. కేరళ రాష్ట్రంలో 19 మంది పిల్లలకు నోరో వైరస్ పాజిటివ్ అని తేలడంతో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ముందుజాగ్రత్తలు తీసుకున్నారు. మరుగుదొడ్డికి వెళ్లి వచ్చాక, భోజనం చేసేముందు సబ్బుతో చేతులు కడుక్కోవాలని వైద్యాధికారులు సూచించారు.

## ధర్మపురి నరసింహస్వామిని దర్శించుకొన్న పవన్ కళ్యాణ్

(మొదటి పేజీ తరువాయి)



నరసింహస్వామి దేవస్థానాలను దర్శించుకోవడంలో భాగంగా, మొదటగా ధర్మపురి లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకొన్నట్లు, ఆయన కృపతో ప్రజలకు మేలు చేయాలనే నేను రాజకీయంఒయాలోకి వచ్చినట్లు పవన్ కళ్యాణ్ చెప్పారు. ప్రజలతో ఎన్నుకొన్న ప్రజా ప్రతినిధులు ప్రజా సంక్షేమాన్ని పట్టకుండా, స్వంత ఏజండాతో ప్రజలను ఇబ్బందులపాలు చేస్తున్నారని, సంక్షేమ రాజ్యమే లక్ష్యమ్గా, ప్రజాహితం కొరకే పార్టీ స్థాంచనని ఐనా చెప్పుకొచ్చారు. రాబోయే కాలంలూ మారుతున్న రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా, పరిమిత సీట్లలో తెలంగాణలో కూడా జనసేన పోటీ చేస్తుందని పవన్ కళ్యాణ్ చెప్పారు. ఎన్నికల కాలంలో అప్పటికప్పుడే పొత్తులపై నిర్ణయాలు ఉంటాయని, ముందుగా ఎలాంటి ఆలోచనలు లేవని ఆయన అన్నారు. పవన్ కళ్యాణ్ కొండగట్టు, ధర్మపురి పర్యటనలో సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనబడింది. ఈ ప్రాంతంలో ఆ పార్టీకి సరియైన నాయకుడు కానీ, అభిమాన సంఘాల నాయకులు గాని లేకపోవడం, అంతా హైదారాబాద్ నుండి వచ్చిన వారే చూసుకోవడంతో, నాహుపల్లి లోని బృందావన్ రిసార్ట్ లో జరిగిన కార్యకర్తల సమావేశం, పాత్రికేయుల సమావేశం రసాభాసగా మారింది. సినిమా నటుడిని చూడాలని వచ్చిన యువతను కట్టడి చేయడంలో పోలీసులు నానా ఇబ్బందులు పడ్డారు. మొత్తానికి సుడిగాలిలా వచ్చిన పవన్ కళ్యాణ్ పర్యటన ఒక సినిమా నటుని పర్యటనగానే ముగిసింది, కాని ఒక రాజకీయ పార్టీ అధినేత పరతనలా, క్రమబద్ధంగా జరగలేదని, వచ్చిన అభిమానుల విషయంలో కూడా పవన్ అంతగా ఆసక్తి చూపలేదని యువత నిరాశ చెందారు. గతంలో ప్రజా రాజ్యంలో ఉంది, సమయం, డబ్బు ఖరుచు చేసున్నవారిని కానీ, అభిమాన సంఘాల నాయ్కులను కానీ ప్రత్యక్షంగా కలుసుకోక పోవడం అభిమానులలో నిరాశనే మిగిల్చింది.

## పంచాయితీ సెగ్రి గేషన్ షెడ్‌ను పరిశీలన

**మహాదేవపూర్ జనవరి 24 (ప్రజా మంటలు) :** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీపతి బాపు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెగ్రి గేషన్



షెడ్డును డివిజనల్ పంచాయతీ అధికారి సుధీర్ పరిశీలించారు. వర్మీ కంపోస్ట్ సేంద్రియ ఎరువు తయారీ గురించి గ్రామ కార్యదర్శి రజినీకాంత్ రెడ్డి నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సెగ్రి గ్రేషన్ షెడ్ చెట్టు రక్షణ వలయం ఏర్పాటు చేయాలని తెలిపారు. వైకుంఠధామం స్మశాన వాటికను పరిశీలించి, గ్రామపంచాయతీ నర్సరీల వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీఓ ప్రసాద్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కంటి వెలుగులో 133 మందికి

## కంటి వెలుగు వైద్య పరీక్షలు

**సికింద్రాబాద్, జనవరి 24 (ప్రజామంటలు) :** బన్సీలాల్ పేట డివిజన్ పద్మారావునగర్, హమాలీబస్తీ లోని కంటివెలుగు శిబిరంలో మొత్తం 133 మందికి



ఐ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, 60 మందికి కంటి అద్దాలను పంపిణీ చేసినట్లు క్యాంపు ఇంచార్జీ డా.ప్రశాంతి తెలిపారు. అలాగే మరో 22 మందికి అవసరమైన అద్దాల కోసం ఇండెంట్ పెట్టినట్లు పేర్కొన్నారు. శిబిరంలో డాక్టర్ మౌనిక, పీ.హెచ్.ఎన్ సత్తమ్మ, ఏ.ఎన్.ఎమ్ జీనత్ బీ , వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎన్ని ఇబ్బందులు

## ఎదురైనా చదువును అపొద్దు

**- మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్.**

**జగిత్యాల జనవరి 24 (ప్రజామంటలు) :** జగిత్యాల పట్టణంలోని నవ్య బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు వికెబి ఫంక్షన్ హల్ లో నిర్వహించిన వీడుకోలు పార్టీ కి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్పర్సన్ డా.భోగ.శ్రావణిప్రవీణ్,




సంప్రదాయ బద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి, చదువుల తల్లి సరస్వతి దేవికి పూలమాల వేసి ఘనంగా ప్రారంభించారు. చైర్పర్సన్ మాట్లాడుతూ విద్యార్థులకు కలల వైభవాన్ని విశ్లేషించి చెప్పాలని తద్వారా వారికి కలల పట్ల ఆసక్తి పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో ముందడుగు వెయ్యాలని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా చదువును అపొద్దు అని, అన్నిటికీ తట్టుకొని ప్రతి విద్యార్థి లక్ష్యం వైపు ఆడుగులు వేస్తే విజయం వరిస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీపాద నరేష్,ప్రిన్సిపాల్ ఈశ్వర్,అధ్యాపక బృందం విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దు ముషాయిరా పోస్టర్ విడుదల

**జగిత్యాల జనవరి 24 (ప్రజా మంటలు) :** తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆద్వర్యంలో ఆల్ ఇండియా ముషాయిరా ను జనవరి 29 న మున్సిపాల్ టౌన్ హాలో నిర్వహిస్తున్నారు. ముషాయిరా ప్రచార పోస్టర్ ను ఎమ్మెల్యే క్యాంపు



కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ విడుదల చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ ఎండి. ముజాహిద్ అదిల్, జనరల్ సెక్రటరీ జమీర్ అలీ అద్నాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇఫ్తికార్ అలీ జుబైర్, కన్వీనర్ ఫజల్ బేగ్, సయ్యద్ అహ్మద్, బీఆర్ఎస్‌తో పాటు కన్వీనర్ ముషైరా అబ్దుల్ ముజాహిద్ ఆదిల్, పార్టీ నాయకులు పాల్గొన్నారు. సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఉర్దూ మధురమైన భాష అని, ముషాయిరా నిర్వహిస్తున్న ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ను అభినందించి ఉర్దూ ప్రేమికులు ముషాయిరాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## జనగామలో జాతీయ బాలికా దినోత్సవం

**జనగామ జనవరి 24 (ప్రజామంటలు) :** మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం జనగామ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా సంక్షేమ అధికారి జయంతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి. హెచ్. శివలింగయ్య జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని "బేటి బచావో బేటి పడావో" నినాదంతో పోస్టర్లు ఆవిష్కరించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి ఉత్తమ ప్రతిభ చాటిన పిల్లలకు శాలువా జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ బాలిక విద్యను ప్రోత్సహిస్తూ, పటిష్టం చేయవలసిన అవసరం ఉందన్నారు. సమాజంలో బాల బాలికలు సమానమని, బాలికలు అన్ని రంగాల్లో ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు. బాలికలు అన్ని వేళలా అప్రమత్తంగా ఉండాలని, వారు లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధన కొరకు కృషి చేయాలని, అధికారులంతా బాలికల అభ్యున్నతికి తోడ్పాటును అందించాలని సూచించారు. బాలికలో ఉన్న ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించాలన్నారు. కౌమార దశలో ఉన్న ఆడపిల్లలకు సరైన దిశా నిర్దేశం చేస్తూ బావిభారత పౌరులుగా తీర్చిద్దేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో విజయాలు సాధించాలని కోరారు. ఆడపిల్లలపై ఇంకా కొన్ని చోట్ల జరిగే అఘాయిత్యాలు, భ్రూణ హత్యలు, పింద నిర్ధారణా పరీక్షలు, పూర్తి స్థాయిలో నిర్మూలించుటకు సమాజంలో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టవలసిన అవసరం ఉందన్నారు. అనంతరం కెజివిపి చౌడారంలో పిల్లలతో జాతీయ బాలిక దినోత్సవం వేడుకల కార్యక్రమం నిర్వహించారు. సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, బాలల హక్కులు వారి రక్షణకు ఉన్న చట్టాలు గురించి, బాల్యవివాహాలు, బాలల అక్రమ రవాణా, బాలలపై లైంగిక వేధింపులు బాలల అభివృద్ధికి విగాతాలు అని బాలబాలికల రక్షణకై బాలల రక్షణ యంత్రంగాలను ఉపయోగిద్దాం, ఆపద వస్తే వేధింపులు ఉంటే



1098 లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికాంత్, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ గౌసియా బేగం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ఉప్పలయ్య , చౌడారం సర్పంచ్, జనగామ ఎంపీపీ కళింగ రాజు, స్పెషల్ ఆఫీసర్ రాణి , చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ స్వప్న రాణి, సోషల్ వర్కర్ ప్రణయ్, విజయ లక్ష్మి, చైల్డ్ లైన్ కౌన్సిలర్ పద్మావతి పాల్గొన్నారు.

### పరీక్ష పే చర్చ కార్యక్రమంలో

## బీజేపీ యువ నాయకులు సురభి నవీన్

**కోరుట్ల జనవరి 24 (ప్రజా మంటలు) :** విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండాలని మన ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ పరీక్ష పే చర్చ అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టగా, పరీక్ష పే చర్చ కార్యక్రమంలో భాగంగా కల్లూరు మోడల్ స్కూల్ లో చిత్రలేఖనం పోటీని కోరుట్ల నియోజకవర్గ యువ నాయకులు సురభి నవీన్ ప్రాభించారు. విద్యార్థులు కష్టంతో కాకుండా, ఇష్టంతో చదివితే అనుకున్నది సాధించవచ్చు అని ఆయన అన్నారు. చదువుతో పాటు విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించడానికి ఈ పరీక్ష పే చర్చ కార్యక్రమం అని చెప్పారు. ఇందులో భాగంగా చిత్రలేఖనం పోటీని నిర్వహించారు,ఇట్టి చిత్ర లేఖనం పోటీలో గెలిపొందిన విద్యార్థులకు బహుమతులు అందిచారు. కార్యక్రమంలో మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పూదరి నర్సయ్య, బీజేపీ మండల అధ్యక్షులు పంచిరి విజయ్, కల్లూరు సర్పంచ్ వనతాడుపుల అంజయ్య , అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్, మండల ఇన్చార్ యాదగిరి యూసుఫ్ నగర్ సర్పంచ్ గుగ్గిళ్ల తుక్కారం సర్పంచ్, పోతుగంటి శ్రీను,బీజేవైయం మండల అధ్యక్షులు వెంకటరెడ్డి రాజు,గిన్నెల అశోక్ ,గున్నల నరేష్, భూత్ అధ్యక్షులు భాను చందర్, భూమరెడ్డి, శ్రావణ్, శేఖర్, రవి, నాగరాజు, అంజయ్య, మహేష్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## కోరుట్లలో మార్కండేయ జయంతి వేడుకలు

**కోరుట్ల జనవరి 24 (ప్రజా మంటలు) :** కోరుట్ల పద్మశాలీ కులోన్నతి సంఘం ఆధ్వర్యంలో శ్రీ మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి 6.గంటల నుండి సాయంత్రం 7,గం.ల వరకు సుప్రభాత సేవ, రుద్రాభిషేకం, మార్కండేయ ధ్వజారోహణం, అఖండ హారతి, ప్రదోషకాల పూజలు, శివసహస్రనామ పారాయణం తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మార్కండేయ స్వామి దేవాలయం నుండి గాంధీ రోడ్, జవహర్ రోడ్, కాల్వగడ్డ చౌరస్తా, కార్గిల్ చౌక్ మీదుగా దేవాలయం వరకు కొనసాగిన శోభాయాత్రలో పద్మశాలీ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అద్యక్షులు జక్కల ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, ఉపాద్యక్షుడు రాదం అశోక్, ప్రదాన కార్యదర్శి కైరంకొండ రాజ గంగాదర్, సహాయ కార్యదర్శి కటుకం నారాయణ, కోశాధికారి అందే రమేష్. యువత కోషాధికారి సదుల మనోజ్, దాసరి రాజశేఖర్, పెండం గణేష్, గడ్డం మధు, జిల్లా ధనుంజయ్, ఆడెపు అశోక్, సదుబత్తుల ప్రసాద్, వాసం భూమనందం, రుద్ర సుదాకర్, బింగి వెంకటేష్, వాసం అజయ్, జక్కుల ప్రవీణ్, సాంబారు మహేష్, ఆడెపు నరేష్, మిట్టపెల్లి రమణ, అల్లె రాము, ఎక్కలేదేవి గంగాధర్, గాజేంగి లక్ష్మిపతి తదితరులు పాల్గొన్నారు.



## కాండం తొలిచే పురుగు వ్యాధి పై రైతులకు అవగాహన కల్పించాలి

**ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.**

**జగిత్యాల 24 జనవరి (ప్రజా మంటలు) :** జగిత్యాల నియోజకవర్గ వ్యవసాయ శాఖ అధికారులతో ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణ అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ 2023 నూతన సంవత్సర క్యాలండర్ ను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాండం తొలిచే పురుగు వ్యాధి పై రైతులకు అవగాహన కల్పించడం వ్యవసాయ అధికారుల భాధ్యత అని, అధికారులు ఆయా క్లస్టర్ రైతు వేదికలను ఉపయోగించు కొవాలని కోరారు. వరి కి యూరియా వాడకం, సాగు నీరును రైతులు తగ్గించాలని,అవగాహన లేకుండా ఇష్టారీతిన రైతులు ఫెస్టిసైడ్ లు వాడడం సరికాదని, వ్యవసాయ అధికారుల సలహాలు,సూచనలు పాటిస్తూ కాండం తొలిచే పురుగు వ్యాధిని అరికట్టాలని, రేపటి నుండి వ్యవసాయ అధికారుల అవగాహన కార్యక్రమాలకు రైతులు హాజరై సద్వినియోగం చేసుకోవాలని సంజయ్ కుయార్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి సభ్యులు దామోదర్ రావు,బాల ముకుందం, మండల రైతు బంధు సమితి కన్వీనర్ నక్కల రవీందర్ రెడ్డి, ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్,పాక్స్ ఛైర్మెన్ లు మహిపాల్ రెడ్డి,సందీప్ రావు,సర్పంచ్ నారాయణ,ఏఎంసి డైరెక్టర్ దమ్మ



రాజిరెడ్డి,అంకం సతీష్,ఇంఛార్జి డిఏఒ కల్పన, ఎఒ లు తిరుపతి నాయక్, వినీల, ముక్తేశ్వర్ మరియు ఎఇఒ లు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో మార్కండేయ జయంతి

**గొల్లపల్లి జనవరి 24(ప్రజా మంటలు) :** గొల్లపల్లి పట్టణ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మహా ఋషి భక్త మార్కండేయ జయంతి నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అంకం భూమయ్య, ప్రధాన కార్యదర్శి చౌటపల్లి తిరుపతి ఉపాధ్యక్షులు ధర్మపురి మల్లేశం ఎనగందుల శంకర్, గజెంగి సత్తయ్య, సామల వీరస్వామి చౌటపల్లి రఘునందన్, వెంకటస్వామి ,లక్ష్మీనారాయణ రవి ,కిరణ్ పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.



### మార్కండేయ జయంతి

## ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్సీ ఎల్ రమణ

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మార్కండేయ జయంతి ఉత్సవాలకు హాజరీయన ఎమ్మెల్సీ రమణ, స్వామివారిని దర్శించుకున్నారు ఎమ్మెల్సీ



రమణను, జడ్పిటిసి బాదినేని రాజేందర్ను శాలువాతో సత్కరించారు కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుచేంధర్ ఎంపిటిసి మహేష్ గారు కో ఆప్షన్ సభ్యులు రెహమాన్, వివిధ గ్రామాల సర్పంచులు జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, పద్మశాలి మండల అధ్యక్షులు పరమేశ్వరు పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

### సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను

## అందచేసిన డిప్యూటి స్పీకర్

**సికింద్రాబాద్, జనవరి 24(ప్రజామంటలు) :** పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని డిప్యూటి



స్పీకర్ టి.పద్మారావుగౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం లాలాపేట్ కు చెందిన సునీత(రూ.ఒక లక్ష), హమాలీబస్తీకి చెందిన శారద( రూ.ఒక లక్ష) సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరు కాగా వారికి పత్రాలను అందచేశారు. కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయికల్‌లో మార్కండేయ జయంతి

**రాయికల్ జనవరి 24(ప్రజా మంటలు) :** రాయికల్ పట్టణంలో మార్కండేయ జయంతి ఉత్సవాలును పద్మశాలి సేవా సంఘం, యువజన సంఘం, మహిళా సంఘ సభ్యుల ఆధ్వర్యంలో,



మార్కండేయ దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించి, ఆలయ పూజారిచే హెూమ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు భోజనాలు ఏర్పాటు చేశారు.. కార్యక్రమంలో రాయికల్ పట్టణ పద్మశాలి సంఘ సేవా సంఘ అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి మామిడాల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు శ్రీరాముల సత్యనారాయణ, సిరిపురం రఘు, కోశాధికారి చిలివేరి నరసయ్య, యువజన సంఘం అధ్యక్షుడు ఆడేపు నరసయ్య, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కార్యదర్శి సామల సతీష్, కోశాధికారి భీమనాతి నరేష్, అష్టమవాడ పెద్దలు, శ్రీరాముల వెంకటస్వామి, మచ్చ గంగరాజం,ఏలిగేటి హనుమాన్లు, మహిళా సంఘ సభ్యులు, యువజన సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### కంటి వెలుగు సెంటర్ ని ప్రారంభించిన

## మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక

**హుజూరాబాద్ జనవరి 24 (ప్రజా మంటలు) :** హుజురాబాద్ పట్టణ కేంద్రంలోని 23వ వార్డులో వార్డు కౌన్సిలర్ మొలుగురి పూర్ణచందర్



సృజన ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ చేతుల మీదుగా కంటి వెలుగు సెంటర్ ప్రారంభించి, కంటి అద్దాలను అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల, మెడికల్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది మరియు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



మార్కండేయ జయంతి సందర్భంగా శోభాయాత్ర లో పాల్గొన్న శాతావాహన యు. పి. ఎస్, వాణి నగర్, జగిత్యాల విద్యార్థిని విద్యార్థులు



## కెబిఆర్ పార్క్‌లో మొక్కలు నాటిన వద్దిరాజు

**పర్యావరణాన్ని కాపాడుకుందామని పిలుపు**

**హైదరాబాద్,జనవరి24(ప్రజామంటలు):** వాతావరణ సమతుల్యాన్ని, ప్రకృతిని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఎంపీ సంతోష్ కుమార్ ఉద్యమ స్ఫూర్తితో 17 కోట్ల మొక్కల్ని నాటించడం అభినందనీయమన్నారు. మొక్కల్ని నాటడం ద్వారా మనతోపాటు భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతందని పేర్కొన్నారు. మంగళవారం రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా కేబీఆర్ పార్కులో ఆయన మొక్కల్ని నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మానవాళిని పట్టి పీడిస్తున్న భూతాపాన్ని, వాతావరణ కాలుష్యాన్ని పారదోలేందుకు పెద్ద ఎత్తున మొక్కల్ని నాటడం, నాటించడం, వాటిని పరిరక్షించడం అత్యవసరం అని చెప్పారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు ఎంపీ సంతోష్ కుమార్ ఉద్యమ స్ఫూర్తితో మొక్కల పరిరక్షణను చేపడుతున్నారన్నారు. ఇప్పటివరకు 17కోట్ల మొక్కల్ని నాటించి, వాటిని పరిరక్షిస్తున్న సంతోష్ కుమార్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజుతో పాటు మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, కాపునాడు జాతీయ అధ్యక్షులు తాడివాక రమేష్ నాయుడు, మున్నూరుకాపు ప్రముఖులు కొండా దేవయ్య, సర్దార్ పుట్టం పురుషోత్తంరావు, ఆవుల రామారావు, ఉరుమడ్ల నర్సింహ, ఊసా రఘు, గుండ్లపల్లి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## 28 నుంచి షర్మిల పాదయాత్ర కొనసాగింపు

**హైదరాబాద్,జనవరి24(ప్రజామంటలు):** వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల పాదయాత్ర ఈనెల 28 నుంచి తిరిగి ప్రారంభంకానుంది. గతంలో ఎక్కడైతే



పాదయాత్రకు బ్రేక్ పడిందో అక్కడి నుంచే యాత్ర సాగనుంది. 4000 వేల కిలో మీటర్ల మైలు రాయి వరకు షర్మిల పాదయాత్ర సాగనుంది. వరంగల్‌లో భారీగా పాదయాత్ర ముగింపు సభను నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది. ఇప్పటికే 3512 కిలో మీటర్ల వరకు షర్మిల పాదయాత్ర చేసిన విషయం తెలిసిందే. 28 నుంచి మొదలయ్యే పాదయాత్ర కోసం వైఎస్సార్టీపీ నాయకులు పోలీసులను ఆశ్రయించారు

## ఎమ్మెల్యే ముత్తిరెడ్డి నివాసం ముట్టడికి యత్నం

**జనగామ,జనవరి24(ప్రజామంటలు):** జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఇంటిని ముట్టడించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు యత్నించారు. మూడు రోజుల క్రితం ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నేతలను బూతులు తిట్టారని ఆరోపించారు. ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఎమ్మెల్యే ఇంటి ముందు బైఠాయించిన కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## అమెరికాలో వరుస కాల్పుల కలకలం


**కాలిఫోర్నియా కాల్పుల్లో ఏడుగురు మృతి**

**వాషింగ్టన్,జనవరి24(ప్రజామంటలు):** అమెరికాలో వరుస కాల్పుల ఘటనలు కలకలం సృష్టిస్తున్నాయి. అగ్రరాజ్యం అమెరికాలో వరుసగా జరుగుతున్న కాల్పుల ఘటనలు కలవరానికి గురి చేస్తున్నాయి. కాలిఫోర్నియాలోని హాఫ్ మూన్ బే ప్రాంతంలో వేర్వేరు చోట్ల కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. స్థానిక కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం కాల్పులు చోటు చేసుకున్నాయి. అయితే, కాల్పులకు గల కారణాలు తెలియరాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అలాగే సోమవారం మధ్యాహ్నం అయోవాలో డెస్ మోయిన్స్ చార్టర్ స్కూల్‌లో జరిగిన కాల్పుల ఘటనలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందగా.. మరో ఉపాధ్యాయుడు గాయపడ్డాడు. అతన్ని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంతకు ముందు సైతం కాలిఫోర్నియాలో చైనీస్ న్యూ ఇయర్ వేడుకల్లో కాల్పులు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో దాదాపు పది మంది వరకు మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. షికాగాలో తెలుగు విద్యార్థులపై కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనలో ఏపీలోని బెజవాడకు చెందిన దేవాశిష్ అనే విద్యార్థి మృతి చెందగా.. మరో విద్యార్థి గాయపడ్డాడు.

## అంధత్వం లేని సమాజమే కెసిఆర్ లక్ష్యం

**కంటివెలుగు శిబిరంలో మంత్రి తలసాని**

**హైదరాబాద్,జనవరి24(ప్రజామంటలు):** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అంధత్వం లేని సమాజమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని ఆయన తెలిపారు. హైదరాబాద్ ఇసామియా బజార్ లోని



విక్టోరియా ప్లే గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మంత్రి తలసాని పర్యవేక్షించారు. హైదరాబాద్ నగర వ్యాప్తంగా గత మూడు రోజులుగా ఆరు లక్షలకు పైగా స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించామని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. 1 లక్ష 53 వేల మందికి రీడింగ్ గ్లాసులను అందజేశామని మంత్రి తలసాని అన్నారు. మరో లక్ష 14 వేల మందికి ఒక నెల రోజులలో గ్లాసెస్ ను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు 3 లక్షల 52 వేల మందికి కంటి సమస్యలు లేనట్లు తేలిందన్నారు. 100 రోజుల పాటు కొనసాగే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని తలసాని కోరారు.

# అన్నివర్గాలకు సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు

**విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

**రంగారెడ్డి,జనవరి24(ప్రజామంటలు):** సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తు సమన్యాయం చేస్తున్నారని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం బీఆర్ఎస్ నాయకుడు యంజాల అర్జున్ ఆధ్వర్యంలో జల్‌పల్లి, శ్రీరామకాలనీకి చెందిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఆమె మాట్లాడుతూ గడప గడపకు శుద్ధి చేసిన నీళ్లు అందించే మిషన్‌భగీరథ పథకం దేశానికే ఆదర్శంగా నిల్చిందని అన్నారు. ఒక వైపు రాష్ట్ర అభివృద్ధికి, మరో వైపు ప్రజల సంక్షేమానికి కట్టుబడి పని చేసే ముఖ్యమంత్రి ఉండడం తెలంగాణ ప్రజల అదృష్టమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో వ్యవసాయం,విద్యా, ఆరోగ్యం, విద్యుత్ రంగాలు అభివృద్ధి దిశలో పయనిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ పథకాలు ఇతర రాష్ట్రాల్లో కూడా అమలు



చేయాలని అక్కడి ప్రజలు ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాయని వెల్లడించారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చొరవతో మున్సిపాలిటీ పరిధిలో వరదనీరు సాఫీగా వెళ్లడానికి కోట్లాది రూపాయల నిధులతో నాలా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అన్ని రంగాలలో అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే కాకుండా దేశం అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఆలోచన చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జల్‌పల్లి కో–ఆప్షన్ మెంబర్ సూరెడ్డి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, శంకర్, బీఆర్ఎస్ నాయకులు దూడల శ్రీనివాస్‌గౌడ్, రాజేశ్ పాల్గొన్నారు.

# పేదలకు వరంగా కొత్త వైద్య కళాశాల

## ఆగస్టులో కరీంనగర్ వైద్య కళాశాలలో ప్రవేశాలు : మంత్రి గంగుల కమలాకర్ వెల్లడి

**కరీంనగర్,జనవరి24(ప్రజామంటలు):** ఆగస్ట్ నుంచి కరీంనగర్ వైద్య కళాశాలలో ప్రవేశాలు ప్రారంభం కానున్నాయని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో కరీంనగర్‌లోని పేద విద్యార్థులకు మెడికల్ కళాశాల మంజూరు చేయడం వరమని అన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల రెండు నెలల్లో మరమ్మతు పనులు పూర్తవుతాయని వెల్లడించారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండల కేంద్రంలోని విత్తన శుద్ధి క్షేత్రంలో ప్రభుత్వం నిర్మించనున్న వైద్య కళాశాల తాత్కాలిక భవన నిర్మాణ పనులకు మంత్రి మంగళవారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాశ్వత భవన నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి కేసీఆర్ చే భూమిపూజ చేపడుతామని వివరించారు. కరీంనగర్ లో రెండు ప్రైవేట్ వైద్య కళాశాలలు ఉన్నా నిరుపేద విద్యార్థుల కోసం ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మిస్తున్నామని తెలిపారు. కళాశాలను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, వైద్య శాఖ మంత్ని హరీశ్ రావు కు కృతజ్ఞతలు



తెలిపారు. విత్తన శుద్ధి క్షేత్రంలో తాత్కాలిక భవన నిర్మాణానికి రూ. 7 కోట్ల నిధులు మంజూరు చేశారని తెలిపారు. మొత్తం నాలుగు గోదాంలతో పాటు 25 ఎకరాల స్థలాన్ని కోసం కేటాయించామన్నారు. వీటిలో తరగతి గదులు, లైబ్రరీ, అనాటమీ ల్యాబ్, బయో కెమిస్టీ ల్యాబ్, ఫిసియోలజీ ల్యాబ్, అడ్మిషన్ బ్లాక్ తాత్కాలిక భవన నిర్మాణ పనులు చేపట్టి ఆగస్టు నెలల్లో వంద మంది విద్యార్థులతో ప్రవేశాలు ప్రారంభించనున్నమని తెలిపారు. శాశ్వత భవన నిర్మాణం ప్రస్తుతం టెండర్ దశలో ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, నగర మేయర్ సునీల్ రావు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, జిల్లా కలెక్టర్ కర్ణన్, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపా రాణీ హరి శంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, వైద్య కళాశాల ప్రిన్సిపల్, ప్రభుత్వ ఆసుపత్రి సూపింటెండెంట్, కార్పొరేటర్లు , కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గతంలో కుప్పలు తెప్పలుగా అర్జీలు

## ఇప్పుడు సమస్యలే లేవని తెలుస్తోంది: నాగోబా దర్బార్‌లో మంత్రి ఇంద్రకరణ్

**ఆదిలాబాద్,జనవరి24(ప్రజామంటలు):** తెలంగాణను చూసి దేశం చాలా నేర్చుకోవాలని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. కేస్లాపూర్ నాగోబా జాతరలో జరిగిన దర్బార్ కార్యక్రమంలో మంత్రులు ఇందకరకరణ్ రెడ్డి, సత్యవతి, ఎమ్మెల్యేలు రేఖానాయక్ తదితరులు



పాల్గొన్నారు. గతంలో దర్బార్‌లో సంచుల నిండా అర్జీలు వచ్చేవని, కానీ కేసీఆర్ సీఎం అయ్యాక పరిస్థితి మారిపోయిందని మంత్రి





ఇంద్రకరణ్ అన్నారు. అందుకే దర్బార్‌లో ఇప్పుడు వినతులు రావడం లేదన్నారు. జాతరకు వచ్చిన కేంద్రమంత్రి అర్జున్ ముండా నాగోబా అభివృద్ధికి ఒక్కరూపాయి కూడా ప్రకటించకపోవడం బాధాకరమని అన్నారు. ఎంపీ సోయం బాపూరావు ప్రజా సమస్యలపై ఏ ఒక్క మీటింగ్‌కు రాడని, దర్బార్‌కు రాని ఆయన ప్రజాప్రతినిధి ఎలా అవుతాడని ఇంద్రకరణ్ ప్రశ్నించారు. నాగోబా అభివృద్ధికి త్వరలో రూ. 12.5 కోట్లు విడుదల చేయనున్నట్లు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. మారుమూల ప్రాంతాలన్నింటికి త్వరలోనే త్రీ ఫేజ్ కరెంటు అందిస్తామని హామీ ఇచ్చారు. పోడు భూములకు అతి త్వరలోనే పట్టాలిస్తామని ఈ సందర్భంగా మంత్రి ప్రకటించారు. నాలుగేళ్లుగా ఏజెన్సీలో విషజ్వరాలు లేవని, జిల్లాలో ఇంకేమైనా సమస్యలుంటే పరిష్కారం అయ్యేలా చూస్తామని అన్నారు. గిరిజనులు భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించే నాగోబా జాతరకు అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ హాజరయ్యారు. గిరిజన ఆరాధ్య దైవమైన నాగోబాను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గిరిజన దర్బార్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రేఖా శ్యాంనాయక్, రాథోడ్ బాపురావు, జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఐటీడీఏ పీవో వరుణ్ రెడ్డి మెస్రం వంశీయులు, తదితరులు పాల్గొన్నారు.

# వసంత పంచమికి ప్రత్యేక బస్సులు

## నేటి నుంచి మొత్తం 108 బస్ సర్వీసులు : ఆర్టీసీ అధికారుల వెల్లడి

**హైదరాబాద్,జనవరి24(ప్రజామంటలు):** వసంత పంచమి సందర్భంగా ఈనెల 26న రాష్ట్రంలోని పలు జిల్లాల పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులను నడిపేందుకు టీఎస్ ఆర్టీసీ ఏర్పాటు చేసింది. మొత్తం 108 బస్సులను ప్రత్యేకంగా కేటాయించింది, నిర్మల్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాస రకు 88, సిద్దిపేట జిల్లాలోని వర్గల్‌కు 20 బస్సులను నడుపుతున్నామని వెల్లడించింది. బుధ, గురువారాల్లో ఈ బస్సులు ఆయా డిపోల నుంచి నడుస్తాయని తెలిపారు. బాసరకు హైదరాబాద్ ఎంజీబీఎస్ నుంచి 21, జేబీఎస్ నుంచి 12, నిజామాబాద్ నుంచి 45, హన్మకొండ నుంచి 5, కరీంనగర్ నుంచి 4, జగిత్యాల నుంచి ఒక బస్సును ఏర్పాటు చేసినట్లు వివరించారు.



వర్గల్‌కు సికింద్రాబాద్(గురుద్వారా) నుంచి ప్రతి అరగంటకో బస్సు నడుస్తాయని పేర్కొన్నారు. సికింద్రాబాద్ గురుద్వారా నుంచి 10, జేబీఎస్ నుంచి 6, గజ్వేల్ నుంచి 2, సిద్దిపేట నుంచి 2 బస్సులను నడుపుతున్నామని తెలిపారు. వసంత పంచమి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బాసర, వర్గల్‌కు 108 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు టీఎస్‌ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్, సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. భక్తుల రద్దీ మేరకు అదనపు సర్వీసులను సంస్థ పెంచుతుందని స్పష్టం చేశారు. ఈ ప్రత్యేక బస్సు సర్వీస్ లను ఉపయోగించుకోవాలని భక్తులకు సూచించారు.



## మంత్రి మహ్మూద్ అలీతో కలసి బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభించిన కెటిఆర్

**నారాయణపేట,జనవరి24(ప్రజామంటలు):** నారాయణపేటలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి కేటీఆర్ పర్యటన చేపట్టారు. పర్యటలో పలు అభివృద్ధి పనులకు మంత్రులతో కలిసి ప్రారంభోత్సవం చేసారు. మొదట సింగారం వద్ద బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని హోంమంత్రి మహమూద్ అలీతో కలిసి కేటీఆర్ ప్రారంభించారు. ఆ తర్వాత కార్యాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు సీటులో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని కూర్చుండబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు కేటీఆర్ పార్టీ కార్యాలయం వద్ద గులాబీ జెండాను ఎగురవేశారు. పర్యటనలో భాగంగా మంత్రులు సమీకృత కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలకు శంకుస్థాపన చేసారు.

సమీకృత మార్కెట్, సఖీ కేంద్రాన్ని మంత్రులతో కలిసి కేటీఆర్ ప్రారంభోత్సవం చేసారు. కొండారెడ్డిపల్లి చెరువు మినీ ట్యాంక్ బండ్, సీనియర్ సిటిజన్ పార్క్‌కు ప్రారంభోత్సవం చేసారు. ఆ తర్వాత జరిగే బహిరంగ సభలో పాల్గొననున్నారు.

## ఏషియన్ ఛాంపియన్‌షిప్‌కు తొర్రూరు యువత

**అభినందించిన మంత్రి ఎర్రబెల్లి**

**జనగామ,జనవరి24(ప్రజామంటలు):** షూటింగ్‌లో తెలం గాణ తరపున ఏషియన్ చాంపియన్ షిప్‌కు ఎంపికైన తొర్రూరుకు చెందిన బొల్లు పవన్, మంగళపల్లి మధు, దొనికె జాహ్నవి, మందుల ఉమను మంత్రి దయాకర్‌రావు అభినందించారు. పర్వతగిరి లోని నివాసంలో మంగళవారం ఉదయం స్థానిక జెడ్పీటీసీ శ్రీనివాస్, షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెడుపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో క్రీడాకారులు మంత్రిని కలిశారు. ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి 3 వరకు ఢిల్లీలో జరిగే ఏషియన్ చాంపియన్ షిప్ పోటీల్లో తెలంగాణ తరపున క్రీడల్లో పాల్గొంటారని మంత్రికి తెలిపారు. పాండిచ్చేరి, కేరళ, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు జరిగే సౌత్ జోన్ పోటీల్లో విజేతలుగా నిలిచి, ఏషియన్ చాంపియన్‌షిప్‌కు ఎంఎ కయ్యారని వివరించారు. వారికి కావాల్సిన వసతులు ఎర్రబెల్లి ట్రస్ట్ నుంచి కల్పిస్తున్నట్లు తెలుపగా.. మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఏషియన్ ఛాంపియన్షిప్‌లో విజేతలుగా నిలిచి తెలంగాణ రాష్ట్రం, పాలకుర్తి పేరు నిలబెట్టాలని మంత్రి ఆక్షాంచిన మంత్రి.. వారికి శుభాకాంక్షలు తెలిపారు.



### వసంత పంచమికి బాసరకు 88,

# వర్గల్‌కు 20 బస్సుల ఏర్పాటు

**హైదారాబాద్ జనవరి 24 (ప్రజా మంటలు) :** వసంత పంచమి సందర్భంగా భక్తుల సౌకర్యార్థం 108 ప్రత్యేక బస్సులను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్‌ఆర్టీసీ) ఏర్పాటు చేసింది. నిర్మల్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసరకు 88 బస్సులు, సిద్దిపేట జిల్లాలోని వర్గల్‌కు 20 ప్రత్యేక బస్సులను నడపనుంది. బుధ, గురువారాల్లో ఈ బస్సులు తిరుగుతాయి. బాసరకు హైదరాబాద్ ఎంజీబీఎస్ నుంచి 21, జేబీఎస్ నుంచి 12, నిజామాబాద్ నుంచి 45, హన్మకొండ నుంచి 5, కరీంనగర్ నుంచి 4, జగిత్యాల నుంచి ఒక బస్సును ఏర్పాటు చేసింది. వర్గల్‌కు సికింద్రాబాద్(గురుద్వారా) నుంచి ప్రతి అరగంటకో బస్సు నడిచే విధంగా టీఎస్‌ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు చేశారు. సికింద్రాబాద్ గురుద్వారా నుంచి 10, జేబీఎస్ నుంచి 6, గజ్వేల్ నుంచి 2, సిద్దిపేట నుంచి 2 బస్సులను నడుపుతున్నారు. ఈ నెల 26న వసంత పంచమి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బాసర, వర్గల్‌కు 108 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు టీఎస్‌ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్, సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. భక్తుల రద్దీ మేరకు అదనపు సర్వీసులను సంస్థ పెంచుతుందని వారు స్పష్టం చేశారు. ఈ ప్రత్యేక బస్సు సర్వీస్ లను ఉపయోగించుకుని క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని భక్తులకు సూచించారు. ఈ ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి వివరాలతో పాటు ముందస్తు రిజర్వేషన్ కోసం తమ అధికారిక వెబ్ సైట్ www.tsrtconline.in ను సందర్శించాలని కోరారు.

# గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తాం

### లంబాడిల ఐక్య నాయకులు

**రాయికల్ జనవరి 24(ప్రజా మంటలు) :** గిరిజనుల అభివృద్ధికి అన్ని రకాలుగా ముందుండి కృషి చేస్తానని రాయికల్ మండల లంబాడీల ఐక్యవేదిక మండల



అధ్యక్షుడు బానోతు రమేష్ నాయక్ అన్నారు మంగళవారం రాయికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మాలోత్ సురేందర్ నాయక్ రాయికల్ మండల లంబాడీల ఐక్యవేదిక మండల అధ్యక్షునిగా భానోత్ రమేష్ నాయక్ ను నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు ఈ సందర్భంగా బానోతు రమేష్ నాయక్ మాట్లాడుతూ మండలంలో గిరిజన అభివృద్ధికి అన్ని రకాలుగా ముందుండి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని వారికి ఎల్లవేళలా మా సహాయ సహకారాలు ఉంటాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మాలోత్ తిరుపతి నాయక్ సురేందర్ నాయక్ తిరుమల్ నాయక్ సంతోష్ నాయక్ శేఖర్ నాయక్ పాల్గొన్నారు.

### మరణించిన కుటుంబాలను

# పరామర్శించిన ఎమ్మెల్యే రాజయ్య

**వేలేరు జనవరి 24 (ప్రజామంటలు) :** మండల పరిధిలోని లోక్యతండాలో భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ పంచాయతీ కార్యదర్శి మురావత్ వీరునాయక్ తండ్రి గన్యా నాయక్ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకొని



స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి డా. తాటికొండ రాజయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వేపలగడ్డ తండాలో ఇటీవల మరణించిన అజ్మీరా లక్ష్మణ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.

### నూతన గ్రామ పంచాయతీ

# భవన శంకుస్థాపన

**ఇబ్రహీంపట్నం జనవరి 24(ప్రజా మంటలు) :** మండలంలోని కోమటి కొండాపూర్ గ్రామంలో 20 లక్షల వ్యయంతో నిర్మించే నూతన గ్రామపంచాయతీ భవనానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు శంకుస్థాపన చేశారు. 15 లక్షలతో సిసి రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ,



ప్రతి పల్లె అభివృద్ధికి టిఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. నూతనంగా ఏర్పడిన గ్రామాలకు గ్రామపంచాయతీలు భవనాలను మంజురు చేయడం జరిగిందని, పల్లెలో పచ్చదనంతో ఉండేందుకు హరితహారం కార్యక్రమం, పల్లె ప్రకృతివనాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి జగన్ రావు, జడ్పిటిసి కంఠం భారతి, సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసి లు జలేశ్, తిమ్మని రాములు, సర్పంచులు, మరియు వార్డ్ మెంబర్లు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రూణ హత్యల నివారణ కరపత్రం ఆవిష్కరణ

### ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రి ఇంచార్జ్ డా. శశికాంత్ రెడ్డి

**జగిత్యాల, జనవరి 24( ప్రజా మంటలు) :** లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జ్, పిల్లల వైద్యులు డాక్టర్. జంగిలి శశికాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం బ్రూణ హత్యల నివారణ దినోత్సవంతో పాటు జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా జగిత్యాలలోని ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రిలో సామాజిక వేత్త తవుటు రామచంద్రం బ్రూణ హత్యలను ఆపాలని ముద్రించిన కరపత్రం డాక్టర్ శశికాంత్ రెడ్డి, ఆసుపత్రి డాక్టర్లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిల్లల వైద్య నిపుణులు శశికాంత్ రెడ్డి మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం వల్ల ఆడపిల్ల అని తెలియగానే పురిటిలోనే బిడ్డను చిదిమేస్తున్నారని ఇది ఎంతమాత్రం సరికాదన్నారు. లింగ నిర్ధారణ చేయబడవనే ఆసుపత్రుల్లో బోర్డులు కనబడుతున్నా, కొందరు చాటు మాటుగా పరీక్షలు చేస్తూ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని, ఈ అరిష్టం మనకు చుట్టుకోకుండా బ్రూణ హత్యలను ఆపేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని శశికాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. లింగ నిర్ధారణ పరీక్షల విధానం ఇలానే కొనసాగితే స్త్రీ, పురుష నిష్పత్తిలో తేడాలు ఘనణీయంగా పెరిగిపోవడం ఖాయమని, దీన్ని నియంత్రించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఆడపిల్లను పుట్టనిద్దాం, బతకానిద్దాం, చదివిద్దాం, ఎదగనిద్దామని చెబుతూ ఆడపిల్ల దేశానికి గర్వకారణమని శశికాంత్



రెడ్డి తెలిపారు. సామాజిక వేత్త తవుటు రామచంద్రం మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షల వల్ల ఇప్పటి సమాజంలో ఆడ పిల్లల సంతతి తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు వినీల, సరిత్రిని, సౌజన్య, చరిత్ర, సునీల్, పూర్ణచందర్, స్టాఫ్ నర్స్ ఇంచార్జి దేవిక తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎత్తుగడలను తిప్పికొట్టడమే పనిగా పెట్టుకోవాలి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్

**జగిత్యాల, జనవరి 24(ప్రజా మంటలు) :** రానున్న రోజుల్లో అంబేద్కర్ వాదులకు, దళితులకు బీజేపీ తో పెను ప్రమాదం ఉందని, తక్షణమే అంబేద్కర్ వాదులు బీజేపీ పార్టీని విడాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ దళితులకు పిలుపునిచ్చారు. జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి వంగపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ మనువాద బావజాలంతో కేంద్రంలోని బిజెపి దళిత అభివృద్ధికి అడ్డంకిగా మారిందన్నారు. దళితుల ప్రయోజనాలకై రాష్ట్రంలో ఉన్న దళితులు, మేధావులు, అంబేద్కర్ వాదులు, ప్రజాస్వామిక వాదులు, కవులు, కళాకారులు, సామాజిక వాదులు బీజేపీ ఆలోచనలను గుర్తిస్తూ ఎప్పటికప్పుడు పసిగట్టి తిప్పికొట్టి సమాజాన్ని సమన్వయం చేసేందుకు పనిచేయాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సమాజం . దళిత సమాజ స్వాలంభన దిశగా అంబేద్కర్ వాదులంతా బీజేపీని వీడి బిజెపి పై మరో పోరాటానికి దళిత సమాజానికి మేలుచేసేందుకు అంబేద్కర్ వాదులు, మేధావులు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు కలిసిరావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి



శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టి.ఎస్. జగిత్యాల జిల్లా అధ్యక్షులు గంగాధర నరేష్, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్, శ్రీను, సురేందర్ తోపాటు పలువురు ఉన్నారు.

### జనగామ పోపా ఆధ్వర్యంలో

# అంగరంగ వైభవంగా మార్కండేయ జయంతి ఉత్సవాలు

**జనగామ జనవరి 24 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కళ్లెం రోడ్ ఉన్న శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలను జనగామ పోపా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం శ్రీ భక్త మార్కండేయ స్వామికి, శ్రీ భవాని శంకర స్వామివారికి అభిషేకాలు, శ్రీ భక్త మార్కండేయ స్వామి మహా యజ్ఞం నిర్వహించగా పద్మశాలి కులస్తులు మహాయజ్ఞంలో పాల్గొన్నారు. అనంతరం కీర్తిశేషులు చిలుకురి నారాయణ జ్ఞాపకర్థం వారి సతీమణి చిలుకురి కొండమ్మ వారి కుమారుడు కోడలు చిలుకురి చంద్రమోళి నిర్మల అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ పోపా అధ్యక్షుడు దోర్నాల వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడు గుమ్మడవెల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అక్కల దేవి సింహాద్రి, ఉపాధ్యక్షులు ఏల జనార్దన్, దోర్నాల కుమార్, కాముని శ్రీనివాస్ బాబు, అధికార ప్రతినిధి పిట్టల సతీష్, సహాయ కార్యదర్శిలు మదాసు యెల్లయ్య, నల్ల చిన్న ఆంజనేయులు, కోశాధికారి బిట్ల విజయ్ కుమార్, మంగళంపల్లి జనార్ధన్, బింగి



యాదగిరి, మంగళంపల్లి లక్ష్మీ నారాయణ, మహేశ్వరం శ్రీనివాస్, నల్ల ఆంజనేయులు, బిర్రు సత్యనారాయణ, మంచికట్ల రాజేష్, సామల విష్ణుమూర్తి, అక్కలదేవి నరసింహులు పాల్గొన్నారు.

# సిపిఐ(ఎంఎల్) జాతీయ మహా సభలకు మామిండ్ల రమేష్ రాజా

**జనగామ జనవరి 24 (ప్రజామంటలు):** సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జాతీయ మహాసభలకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా ఎన్నికయ్యారు. రమేష్ రాజా గత రెండు దశబ్దాలకు పైగా కమ్యూనిస్ట్ ఉద్యమంలో కొనసాగుతున్నారు. జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన రమేష్ రాజా కుటుంబం కమ్యూనిస్ట్ నేపథ్యం కలది. కవిగా, రచయితగా, ఉద్యమకారుడిగా ఆయన ప్రజలకు సూపరిచితుడు. గత ఐదేళ్లుగా జనగామ జిల్లా కార్యదర్శిగా పని చేశారు. ప్రస్తుతం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఏఐసిసిటియూ రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 15 నుంచి 20 వరకు బీహార్ రాష్ట్రంలోని పాట్నా నగరంలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ 11వ జాతీయ మహాసభలు జరగనున్నాయి. ఈ మహాసభలకు తెలంగాణ రాష్ట్రం నుంచి



రమేష్ రాజా ప్రతినిధిగా ఎన్నికయ్యారు. 2018లో పంజాబ్ రాష్ట్రంలోని మానస పట్టణంలో జరిగిన పదవ జాతీయ మహాసభలకు తొలిసారిగా ప్రతినిధిగా ఎన్నికై, ఇప్పుడు 11వ మహాసభలకు రెండోసారిగా ప్రతినిధిగా వెళ్తున్నారు. ఈ మహాసభల్లో గత ఐదేళ్ల కాలంలో జరిగిన పోరాటాలు, కార్యక్రమాలు సమీక్షించుకొని రాబోయే కాలంలో చేపట్టబోయే కార్యాచరణలను ఈ మహాసభల్లో రూపొందించనున్నారు. జాతీయ రాజకీయాలతో పాటు తెలంగాణ రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, పార్టీ నిర్మాణం నుంచి ఆ మహాసభల్లో చర్చించనున్నట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా తెలిపారు.

### ఓటు.. ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు

(జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా)



ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు
రాచరికానికి గొడ్డలిపెట్టు
సమసమాజాన్ని సూచించే
దిక్సూచి ఓటు .
కాగితంపై సిరా చుక్క కాదు
బావి భవిష్యత్తుకు బాట
వేలిపై వేసిన గుర్తు కాదు
అభివృద్ధికి నిర్మించే కోట
జాతి మత కుల లింగ వర్ణ
ప్రాంతాభిమానాలకు అతీతంగా
మందు విందు కానుకలు
తాయిలాలకు లొంగకుండా
నీకిచ్చిన ఆయుధాన్ని
నిర్భయంగా నిక్కచ్చిగా
యుక్తితో వాడుకో
విధిగా నిర్వర్తించు
బాధ్యతతో నిర్ణయించు
హక్కును వినియోగించు
ప్రజాస్వామ్యాన్ని నిర్వచించు.

**– బొల్లం బాలకృష్ణ,**
**కరీంనగర్.**

### వృద్ధులకు అన్నదానం

# చేసిన కుటుంబ సభ్యులు

**రాయికల్ జనవరి24(ప్రజా మంటలు) :** రాయికల్ పట్టణానికి చెందిన అందె రాజగంగు వర్ధంతి సందర్భంగా, వారి కుటుంబ సభ్యులు మండలంలోని ఇటిక్యాల గ్రామ



శివారు గల నివేదిత వృద్ధాశ్రమంలో, వృద్ధులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆమె పేరు మీద అనాధ వృద్ధులకు కుటుంబ సభ్యులతో కలిసి అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. అనాధలకు అన్నదానం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అందె రంజిత్, భూమయ్య, కీర్తన, రమ్య, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# సంచార జాతులకు మరుగుదొడ్ల నిర్మాణం

**జనగామ జనవరి 24 (ప్రజామంటలు) :** జనగామ పట్టణ శివారు ప్రాంతంలో నివాసముంటున్న సంచార జాతుల కుటుంబాల మరుగుదొడ్లు నిర్మించే పనులకు జనగామ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు



శ్రీకారం చుట్టారు. జనగామ ప్రాంతంలో నివాసం ఉంటున్న సంచార జాతుల కుటుంబాల మధ్య వారి సమక్షంలో డాక్టర్ సుగుణాకర్ రాజు కూతురు తేజశ్రీ అలోక్ పగిడిపాటి అర్జున్ వంశీ పుట్టినరోజు జరుపుకున్నారు. సుమారు 200 కుటుంబాలలో150 మంది ఆడపిల్లలు బాత్రూంలోకి వెళ్లడానికి లెట్రిన్లు కూడా లేవని, మాకు సహాయం చేయమని, ఎక్కడ బయటికి వెళ్లలేక ఇబ్బందిగా ఉందని, రియల్ ఎస్టేట్ వలన చెట్లు కూడా అడ్డులేక వానా కాలం, ఎండా కాలం నానా ఇబ్బందులు పడుతున్నామని, దయచేసి సహాయం చేయమని ఎంతో హృదయవిధారకంగా అడగటంతో స్పందించిన డాక్టర్ సుగుణాకర్ రాజు నాలుగు బాత్రూం లెట్రిన్లు కట్టించడానికి హామి ఇచ్చి, పని మొదలు పెట్టి మాట నిలబెట్టుకున్నారు. కాలనీ వాసులు సుగుణాకర్ రాజు కు ధన్యవాదాలు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీష్ బాబు

**కోహెడ జనవరి 24 (ప్రజా మంటలు) :** ఎమ్మెల్యే సతీష్ కుమార్ దత్తత తీసుకొన్న మైసంపల్లిలో నారాల స్వప్న, ఏనుగుల అఖిల, కోహెడ మండల ఎంపీపీ కొక్కుల



కీర్తి సురేష్ లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆవుల మహేందర్ మైసంపల్లి గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి రవీందర్ ట బి బి.ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు


**జగిత్యాల జనవరి 24 (ప్రజా మంటలు) :** భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో



మూలమూర్తికి పంచామృత అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ,ఎమ్మెల్సీ ఎల్ రమణ ,జెడ్పి చైర్ పర్సన్ దావసంత సురేష్, మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ బోగ శ్రావణి ప్రవీణ్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి శేష వస్త్రంతో వారిని సత్కరించారు. సాయంత్రం ప్రత్యేక వాహనంపై శివలింగాన్ని ఉంచి పట్టణంలో శోభ యాత్ర నిర్వహించారు. చిన్నారులు మార్కండేయ వేషధారణతో అలరించారు.

# వికలాంగులకు ట్రైసైకిళ్ళను అందజేసిన ఎమ్మెల్సీ రమణ

**జగిత్యాల జనవరి 24 (ప్రజా మంటలు) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల కోసం అందిచే ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ లను, బుగ్గారం మండలం గోపులాపూర్ గ్రామం లో వికలాంగులైన బల్గూరి వెంకట్రావు, మేడిపల్లి సత్తయ్యలకు రెండు ట్రై సైకిలను ఎమ్మెల్సీ ఎల్ రమణ అందజేశారు. బుగ్గారం మండల జెడ్పిటిసి సభ్యులు బాదినేని రాజేందర్, వైస్ ఎంపీపీ జోగినిపల్లి సుచెందర్ బిఆర్ఎస్ పార్టీ మండల



అధ్యక్షులు గాలిపెల్లి మహేష్ మండల కోఆప్షన్ సభ్యులు రహిమాన్ సింగిల్ విండో చైర్మన్ సాగర్ రావు సర్పంచ్ కొమినేని సుశీల నారాయణ ఉపసర్పంచ్ మద్రిపెల్లి రాజేశ్వర్ రెడ్డి సిరికొండ మాజీ సర్పంచ్ దాసరి లచ్చయ్య చెన్నమల్ల ప్రవీణ్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మేడిపెల్లి గంగాధర్ యాదవ సంఘం అధ్యక్షులు ఎరవేణి వినోద్ మరిపెల్లి నారాయణ రెడ్డి, ప్యాక్స్ చైర్మెన్ ఆయిల్నేని సాగర్ రావు, జగిత్యాల మండలం మార్కెట్ కమిటీ డైరెక్టర్ దయ్యాల మల్లారెడ్డి మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సాహితీ చరిత్రలో నిలిచే మైలురాయి

# జనగామ జిల్లా దివంగత కవుల జయంతి వర్ధంతుల కాలమానిని

**-ప్రజా కళాకారులు జి.కృష్ణ ప్రధాన సంపాదకత్వంలో రూపకల్పన**

**- దేశంలోనే ప్రథమం ఈ కాలమాని**

**-మరుగునపడిన కవులకు గుర్తింపు**

**-ఈతరం ఔత్సాహిక కవులకు పరిచయం చేసే ప్రక్రియ**

**జనగామ జనవరి 24 (ప్రజామంటలు) :** తెలంగాణ రాష్ట్రంలోని జనగామ జిల్లా కళలకు కాణాచి. కవులకు కళాకారులకు కొదవలేదు. పల్లె నుండి ఢిల్లీ, ప్రపంచం ఇలా విశ్వవ్యాప్తంగా కీర్తి కెరటాలు అపాదించిన కలం, గళం సైనికులు జనగామ ప్రాంత కళామతల్లి ముద్దుబిడ్డలు. ఆదికావ్యం రామాయణాన్ని రచించిన వాల్మీకి,తెలుగు సాహిత్య చరిత్రలో పాల్కురికి సోమనాథుడు, దిక్కారస్వరమైన బమ్మెర పోతన్నను కన్నగడ్డ. ఈ ప్రాంతం నిరంతరం అస్తిత్వ పోరాటాలకు నిలయమైన జనగామ అనేకమంది కవులకు కళాకారులకు జన్మనిచ్చిన పుణ్యభూమి. ఆదరణకు నోచుకోని కవులకు గుర్తింపు, కవిత్వం మరుగున పడిపోయింది. ఈ నేపథ్యంలో కవులకు కళాకారులను గుర్తించాలనే దృఢ సంకల్పంతో కళారంగంలో విశేష అనుభవం కలిగిన ప్రముఖ ప్రజా కళాకారులు, రేడియో, టివి కళాకారులు జి కృష్ణ, కన్వీనర్గా, కవి, గాయకులు పెట్లోజు సోమేశ్వరాచారి కో కన్వీనర్ ఆలోచనల నుంచి ఆవిర్భవించినదే జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక. ఈ వేదిక ద్వారా అనేక కళా, సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే జనగామ జిల్లాలో మరుగున పడిన కవులను వెలికి తీసి, వారి జయంతులను వర్ధంతులను నిర్వహించుకోవడానికి వీలుగా కాలమానిని రూపొందించాలని ఆలోచన ప్రధాన సంపాదకులు జి. కృష్ణ మస్తిష్కం నుండి వచ్చినదే. ఈ క్రమంలో పెట్లోజు సోమేశ్వరాచారి, పానుగంటి రామమూర్తి, అయిలా సోమనర్సింహాచారి, చిలుమోజు సాయికిరణ్ సంపాదకవర్గం ఏర్పాటు అయింది.

**దివంగత కవులు :**

జనగామ జిల్లాలో మరుగునపడిన కవి పుంగవులు,సాహిత్య, కళారంగాల్లో వీరి కృషి అమోఘమైనది అద్భుతమైనది. పుస్తకాలను సైతం ముద్రించిన కవులు.నాడు జన బాహుళ్యంలో ప్రజల్లో చైతన్యం కలిగించిన స్ఫూర్తి మూర్తులు. వీరిలో రంగరాజు కేశవరావు, కేశిపెద్ది నరసరాజు, గంగుల శాయిరెడ్డి, రామానుజపురం రంగనాథ స్వామి, డాక్టర్ చొల్లేటి నృసింహరామశర్మ,చొ ల్లేటి నృసింహశర్మ, పానుగంటి వెంకటకిష్టయ్య, గుజ్జుల వీరయ్య, పెర్మాండ్ల యాదగిరి, నల్ల నరసింహులు, అంబాల మల్లాగౌడ్, వయ్యా రాజారాం, వంగ నర్సయ్య, మామిండ్ల సాయిలు, శ్రీ భాష్యం శ్రీనివాసచార్య, అనంతోజు బ్రహ్మయ్య, కేశిపెద్ది నారాయణరాజు, చిట్టిమల్లె శంకరయ్య ( రుద్రశ్రీ), పేర్వారం జగన్నాథం, చుక్క సత్తయ్య, గంగుల నారాయణరెడ్డి, పార్శి వెంకటేశ్వర్లు, నూతి నర్సయ్య పంతులు, కడారి మల్లయ్య, అయిలా పండరినాథ్, చౌడవరం విశ్వనాథం, ప్రతికంఠం మధుసూదన్ రాజు, డాక్టర్ వేణుముద్దల నరసింహారెడ్డి, గంగరాజు సుశీలాదేవి, చక్రవర్తుల రాఘవాచారి,ఈటూరి రాధాకిషన్ రావు, జి. వై. గిరి, కావేరి గోపయ్య, గంగరాజు దామోదర్ రావు, పెట్లోజు వెంకటాచారి, రామానుజపురం జీయర్ స్వామి, గంగం సిద్ధారెడ్డి, కడింగుల రాంనర్సయ్య, బుక్క రాజమౌళి, వీరమల్ల సోమదేవరాజు, అన్నవరుల మల్లికార్జున శర్మ, వయ్యా సామ్యేల్, కె.ఎన్. రామారావు, భాస్కరవజ్జుల చంటేశ్వర శర్మ,అనుముల సుబ్రహ్మణ్య శాస్త్రి ఇలా 55 మందిని గుర్తించారు. అలాగే ముదిగొండ విరుపాక్షయ్య, మరింగంటి లక్ష్మణదేశీకులు, రాగి నరసింహులు, తాండవ కృష్ణయ్య మచ్చ రాములు పంతులు వీరి జయంతి వర్ధంతుల సమాచారం లభించలేదు.దాదాపు 6 నెలలు కష్టపడి వివరాలు సేకరించారు. ఈ సమాచార సేకరణలో ప్రముఖ కవులు డాక్టర్ లింగంపల్లి రామచంద్ర , డాక్టర్ రాపోలు సత్యనారాయణ, రెడ్డి రత్నాకర్ రెడ్డి, సాంబరాజు యాదగిరి, కోడం కుమారస్వామి, సాదిక్ అలీ, కొలిపాక బాలయ్య,పొట్టబత్తిని భాస్కర్, గడ్డం మనోజ్ కుమార్, మామిండ్ల రమేష్ రాజా, జంగ వీరయ్య, లగిశెట్టి ప్రభాకర్,మోహనకృష్ణ భార్గవ, మోకాటి నాగరాజు,మీసాల సుధాకర్, రేషపల్లి భానుచందర్, నిమ్మ జయపాల్ రెడ్డి,గంగరాజు శ్రీనివాసా రావులు సహకరించారు. ఈ కాలమాని ముద్రణ, ఆవిష్కరణ సభకు ప్రజా వైద్యులు, బమ్మెర పోతన సాహిత్య వేదిక వ్యవస్థాపకులు కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి ఆర్థికంగా,హార్దిక సంపూర్ణ సహకారం అందించారు. దివంగత కవులను భవిష్యత్తు తరాలకు పరిచయం చేసి, జిల్లా సాంస్కృతిక సాహిత్య వారసత్వాన్ని కొనసాగించడంలో ఉపయోగపడుతుంది. స్థానికంగా వారి కవులను వారే గౌరవించుకోవడానికి జయంతులకు వర్ధంతిలకు అంజలి ఘటించడానికి ఒక దిక్సూచిగా నిలబడుతుంది. దేశంలోనే ఈ కాలమానిని ముద్రించడం ప్రపథమం. జనగామలోనే ఈ వినూత్న కార్యక్రమం చరిత్రలో నిలిచిపోయే మైలురాయిగా నిలిచిపోతుంది. కవుల కళాకారుల వర్ధంతులు జయంతులు ప్రభుత్వమే నిర్వహించాలి






దివంగత కవుల కాలమానిని ముద్రించడంతో పని ముగిసిపోలేదు. అలాగే దివంగత కళాకారుల కాలమానిని కూడా ముద్రించాలి. ఈ కవుల,కళాకారుల వివరాలతో సమగ్ర సాహిత్య చరిత్రను పుస్తకరూపంలో తెవాలి గ్రంథస్తం చేయాలి. వీరి ప్రతిభను వికిపిడియాలో చేర్చి ప్రపంచానికి చాటి చెప్పాలి. ప్రభుత్వమే జయంతి వర్ధంతులు నిర్వహించాలి. జనగామ జిల్లాలో మిని ట్యాంక్ బాండ్ నిర్మాణం జరిగితే వీరి విగ్రహాలు ప్రతిష్ఠించాలి. ఈ దిశగా కార్యచరణ రూపొందిస్తాం.

**జి.కృష్ణ, ప్రధాన సంపాదకులు**
**కన్వీనర్, కవులు కళాకారుల ఐక్యవేదిక, జనగామ.**

### జనగామ జిల్లా కవుల అస్తిత్వాన్ని భవిష్యత్తు తరాలకు అందించాలి



కవులు కళాకారుల ఐక్యవేదిక జనగామ జిల్లాలో మరుగునపడిన కవి పుంగవుల అస్తిత్వాన్ని భవిష్యత్తు తరాలకు అందించాలన్న ముఖ్య ఉద్దేశమే కాలమానిని. ఈ కవుల జయంతులను, వర్ధంతులను స్థానికంగా నిర్వహించుకోవాలి. ప్రజాకవుల సాహిత్యం సామాన్యుడికి పరిచయం చేయడంలో కాలమాని ప్రధాన భూమిక పోషిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు.

**పెట్లోజు సోమేశ్వరాచారి, సహ సంపాదకుడు**
**కో కన్వీనర్**
**కవులు కళాకారుల ఐక్యవేదిక,**
**జనగామ జిల్లా**

### కళలు, సాహిత్యమంటే వల్ల మక్కువ ఎక్కువ

ధిక్కార కవి పోతన నడియాడిన నేల బమ్మెర గ్రామంలో జన్మించాను. కవులు,కళాకారులు, కళలు,



సాహిత్యమంటే మక్కువ ఎక్కువ. ఇటీవల బమ్మెర గ్రామంలో పోతన జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగిన వేళ కవి సమ్మేళనంతో జనగామ కవులతో పరిచయం. మరుగున పడిన సాహిత్యకారులను వెలికితీసే ఉద్దేశ్యంతో వీరు తలపెట్టిన కాలమానిని ముద్రణ నన్ను ఆలోచింపజేసింది. శ్రమతో కూడుకున్న ఈ యజ్ఞంలో ఒక సమిదను కావాలనుకున్నాను సహకరమందించాను. చాలా సంతోషంగా ఉంది.

**కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, ప్రముఖ వైద్యులు,**
**బమ్మెర పోతన సాహిత్య వేదిక,జనగామ**

### ప్రపంచ సాహిత్య చరిత్రలో ఏ ప్రాంతంలో చేయని గొప్ప ప్రయోగం ఈ కాలమానిని



జనగామ జిల్లాకు చెందిన దివంగత కవుల కాలమానిని రూపకల్పన ప్రపంచ సాహిత్య చరిత్రలో ఏ ప్రాంతంలో చేయని గొప్ప ప్రయోగం. ఈ జిల్లాలో చేసిన ప్రయత్నాన్ని స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణ సాహిత్య అకాడమీ తెలంగాణ తేజోమూర్తుల పేరిట దివంగతులైన సాహితీవేత్తల కాలమానిని ఆవిష్కరించడం మా ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది,ఇదే స్ఫూర్తితో కళాకారుల కాలమానిని రూపొందించి ఉగాదికి ఆవిష్కరించే కార్యాచరణలో ఉన్నాము. కవులు కళాకారుల ఐక్యవేదికను రాష్ట్ర స్థాయిలో విస్తరింప జేస్తూ మిగితా జిల్లాల సాహితీ కళా సంస్థలను సమన్వయం చేసి ఆయా జిల్లాలలో కూడా కాలమానిని రూపకల్పనకు కార్యాచరణ చేస్తున్నాము.

**అయిలా సోమనర్సింహా చారి, సహ సంపాదకుడు**
**అధ్యక్షులు, జనగామ రచయితల సంఘం (జరసం).**

### జనగామ జిల్లా కేంద్రంలో కళావేదిక లేకపోవడం వెలితిగా ఉంది



జనగామ జిల్లా చారిత్రక సాంస్కృతిక వారసత్వం, సాహిత్యం, సృజనాత్మకమైన రచనలతో నిలబెట్టిన కవుల జీవన రేఖలను నిరాడంబరమైన వారి జీవన విధానం నేటి తరానికి అందించాలనే సంకల్పం ఈ కాలమానిని. జనగామలో సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం ఒక కళావేదిక లేకపోవడం వెలితిగా ఉంది. ఈ దిశగా మేము ప్రభుత్వాన్ని సాయం చేయాల్సిందిగా అర్థిస్తున్నాం.

**-పానుగంటి రామమూర్తి సహ సంపాదకుడు**
**జిల్లా అధ్యక్షులు, తెరసం.**

---

## కంటి వెలుగు

## కార్యక్రమం దేశానికే ఆదర్శం

**- జేడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్.**

**జగిత్యాల జనవరి 24 (ప్రజా మంటలు) :** జగిత్యాల రూరల్ మండల హనుమాజీ పెట్ గ్రామంలో, కంటి వెలుగు 2వ విడత కార్యక్రమాన్ని జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్ మరియు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్







లు ప్రారంభించారు. కంటి వెలుగు కేంద్రంలో వసతులను,పరీక్షల సరళి నీ అడిగి తెలుసుకొన్న ఎమ్మెల్యే,జెడ్పీ చైర్ పర్సన్ పరీక్షలు చేసుకున్న పలువురికి కళ్ళ అద్దాలను అందజేయగా, వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పీ ఛైర్పర్సన్ మాట్లాడుతూ, ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, పేద ప్రజల కంటి సమస్యల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఉచితంగా వైద్య సేవలను అందిస్తుందని అన్నారు. మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమం మంచి ఫలితాలను అందించిందని, రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 250 కోట్ల రూపాయలు కేటాయించిందని, అవసరమైన వారికి ఉచితంగా కళ్ళద్దాలు అందిస్తారు.వైద్య క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కోరారు. ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, సర్పంచ్ దామోదర్, ఎంపీటీసీ ఆరె సౌజన్య తిరుపతి, ఉప సర్పంచ్ రాజ నర్సయ్య, మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం, కంటి వెలుగు కో ఆర్డినేటర్ డా.జైపాల్ రెడ్డి, ఎంపిడిఓ రాజేశ్వరి,ఎంపివో రవి బాబు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

**హుజురాబాద్ జనవరి 24 (ప్రజా మంటలు) :** బాలురతో పాటు బాలికలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని, బాలురు, బాలికలు ఒకటేనని వారి పట్ల వివక్షత చుపరాదనీ పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా హుజురాబాద్ జిల్లా పరిషత్ బాలికల సెకండరీ పాఠశాలలో స్పందన సేవా సొసైటీ ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ మెంబర్ అనుమాండ్ల శోభారాణి మాట్లాడుతూ ...బాలికల పట్ల వివక్ష చూపద్దని, ప్రభుత్వం బాలికల విద్య కోసం ఎన్నో గురుకుల పాఠశాల లు ఏర్పాటు చేసిందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాల్య వివాహాలు చేస్తే అమ్మాయిల జీవితం దుర్భరంగా మారే అవకాశాలు ఉన్నాయన్నారు. మొబైల్స్ తో కాలక్షేపం చేయకుండా విద్యార్థులు చదువు పై దృష్టి సారించాలన్నారు. ఉన్నత లక్ష్యాలు కలిగి ఉంది వాటిని సాధించుకోవడానికి కృషి చేయాలని సూచించారు. హుజూరాబాద్ ఎంపీడీఓ వి. విజయలక్ష్మి, ఎస్సై రాజన్న, ఇంచార్జి సి డీ పి ఓ తిరుమల లు మాట్లాడుతూ విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు, వేధింపులు ఎదురైతే 100, 1098 లకు కాల్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జి హెచ్ఎం పుష్పలత, డీ సి పి యూ శాంత, ఐసీ పి ఎస్ రమేష్,



కుమారస్వామి సొసైటీ సభ్యులు రాజు, లావణ్య, తిరుపతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

### సాతంత్ర్య సమరయోధుడు జన నాయక్ కర్పూరీ ఠాకూర్ 99వ జయంతి

**జనగామ జనవరి 24 (ప్రజామంటలు) :** జనగామ జిల్లా కేంద్ర కార్యాలయంలో జిల్లా నాయి బ్రాహ్మణ (మంగళ) సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు జిల్లెల్ల గణేష్,ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అభినాష్ అధ్యక్షతన స్వాతంత్ర్య సమర యోధుడు జన నాయక్ కర్పూరీ ఠాకూర్ 99వ జయంతి కార్యక్రమం ఘనంగా



నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ మున్సిపల్ చైర్మన్ పోకల జమున లింగయ్య హజరై కేక్ కట్ చేసి వారి సేవలను కోనియాడారు. ఉపాధ్యాయుడు, బీహార్ రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రి గా రాజకీయంగా రాంవిలాస్ పాశ్వాన్, నితిశ్ కుమార్ లాంటి ఎంతో మంది ప్రముఖులకు గురువుగా పేరు గాంచిన జన నాయక్ కర్పూరీ ఠాకూర్ అని అన్నారు. తెలంగాణా లో కూడా నాయి బ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలని అందు తగు సహాయసహకారాలు తమవంతుగా అందిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో కోశాధికారి అరిగెల శ్రీరాములు, సలహాదారుడు కల్పగూరి ప్రభాకర్, జిల్లా నాయకులు వీరాస్వామి వెంకటస్వామి,బిక్షపతి, శ్రీనివాస్,అశోక్, కిష్టయ్య,రాజు, ఉపేందర్ పాల్గొన్నారు.

### వర్షకొండలో ఘనంగా "జాతీయ బాలికల దినోత్సవం'


**ఇబ్రహీంపట్నం జనవరి 24 (ప్రజా మంటలు) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వర్షకొండ లో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికలకు" కరాటే విద్య " ను ప్రారంభించడం జరిగింది. కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ దొంతుల శ్యామల తుక్కారం, సమాజంలో బాలికల పై జరుగుతున్న భౌతిక దాడులు, అఘాయిత్యాల నుండి కాపాడుకోవడం కోసం కరాటే విద్య ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు



గడ్డం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్ష తెలంగాణ వారి ఆధ్వర్యంలో నేటి నుండి నెల రోజులపాటు ప్రతి రోజు జరిగే శిక్షణ ను చక్కగా ఉపయోగించుకోవాలని తెలిపారు.బాలికల దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థినులకు నృత్య మరియు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ ల ఫోరమ్ కన్వీనర్ పొనకంటి చిన్న వెంకట్, ఉప సర్పంచ్ మంగిలిపెల్లి లక్ష్మణ్, ఎస్ఎంసి సభ్యులు మీరా గంగాధర్, కరాటే శిక్షకులు అవినాష్ ఉపాధ్యాయులు రాజేందర్, కృష్ణ, ప్రసాద్, మురళి, ఇమ్మానుయేల్, ఇబ్రహీం, మమత,భాగ్యలక్ష్మి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షుడుగా పసుల అశోక్ నియామకం

**జనగామ జనవరి 24 (ప్రజామంటలు) :** భారతీయ జనతా పార్టీ జనగామ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా పసుల అశోక్ ను ఎన్నుకున్నారు. బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్ రెడ్డి,ఎస్సి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొట్ల శ్రీనివాస్ ఆదేశాలతో నియామక పత్రాన్ని



అందజేశారు. ఈ సందర్భంగా పసుల అశోక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షుడు గా నన్ను నియమించినందుకు జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి కి,ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు బాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బొట్ల శ్రీను, బీజేపీ లింఘాల ఘనపురం మండల అధ్యక్షుడు గోరిగె సంపత్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ అవకాశాన్ని ఇచ్చిన పార్టీ కోసం అన్ని వేళలా కృషి చేస్తానని,బిజెపి సిద్ధాంతం,ఆదర్శాలకు అంకితమై, నీతి,నిజాయితీ, నిబద్ధత,క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరిస్తానని, సహచర కార్యకర్తలు, పార్టీ కమిటీలతో కలిసి అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటానని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఉద్యమాలు చేపట్టడం ద్వారా పార్టీని,దళిత మోర్చానీ సంస్థాగతంగా పటిష్టపరిచి, అన్ని వర్గాలలో మరింత విస్తరించడానికి కృషి చేస్తానని అన్నారు.

### డీఏ మంజూరు పట్ల టీ.జీ.జీ.డీ.ఏ నేతల హర్షం

**సికింద్రాబాద్, జనవరి 24 ( ప్రజామంటలు) :** ఉద్యోగులకు 2.73 శాతం డీఏ ( ఒక డీఏ ) ను మంజూరు చేయడం పట్ల గాంధీ ఆసుపత్రి



టీ.జీ.జీ.డీ.ఏ యూనిట్ ప్రెసిడెంట్ ప్రొ.ఎస్.రాజేశ్వర్ రావు, సెక్రటరీ డా.భూపేందర్ రాథోడ్ లు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, హెల్త్ మినిస్టర్ టి.హరీష్ రావు లకు కృతజ్ఞతలు తెలిపారు. మిగిలిన మరో రెండు డీఏ లను ఇవ్వాలని, అలాగే ఇప్పటికే పరిపాలన అనుమతులు పొందిన రాష్ట్రంలోని ప్రభుత్వ డాక్టర్ల యూజీసీ ఏరియర్స్ కు సంబందించిన జీవోను విడుదల చేయాలని టీజీజీడీఏ నేతలు విజ్ఞప్తి చేశారు.

## బాలికల సంరక్షణకు
# ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**సికింద్రాబాద్, జనవరి 24 (ప్రజామంటలు) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని బాలికల సంరక్షణ, వారి విద్యా వికాసానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆలిండియా కోలీ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా చిన్నారి బాలికలకు శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో బాలికలపై నానాటికి పెరుగుతున్న దౌర్జన్యాలను ప్రభుత్వం క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిగణలోనికి తీసుకొని అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు అవసరమైతే చట్ట సవరణలు చేసి, బాలికలపై అకృత్యాలకు పాల్పడే వారికి



కఠిన శిక్షలు పడేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరారు. బాలికల విద్యా , వికాసం కోసం పాఠశాలల్లో కనీస సౌకర్యాల కల్పనకు ప్రభుత్వాలు తగిన నిధులను కేటాయించాలని వెంకటేశ్వర్లు కోరారు.

# శివ దీక్షాపరులకు అన్నదానం చేసిన ముస్లిం

**మల్లాపూర్ జనవరి 24( ప్రజా మంటలు) :** మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన కనక సోమేశ్వర కొండ కింద మండల దీక్ష సేకరించిన శివ స్వాములకు



కరీంనగర్ కు చెందిన ముస్లిం కుటుంబానికి చెందిన రబియ సుల్తానా భర్త సలీం కూతురు సమీరా లు అన్న ప్రసాదం అందజేశారు. ఆమె మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా మహాశివరాత్రి పురస్కరించుకొని శివ దీక్ష పరులకు అన్నదానం చేపడుతున్నట్లు తెలిపారు. వైద్యశాఖలో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్నారు. వేములవాడలో విధులు నిర్వహిస్తుండగా మహాశివరాత్రి రోజున కూతురు సమీరా జన్మించిందని తెలిపారు. కుల మతాలకు అతీతంగా శివదీక్ష మహా అన్నదానం రబియా సుల్తానాను పలువురు అభినందిస్తున్నారు.

# మెటుపల్లి ఖబ్రాస్తాన్‌లో గదులకు భూమిపూజ

**మెట్ పల్లి జనవరి 24 (ప్రజామంటలు) :** అన్ని వర్గాల అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం అని మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు అన్నారు. పట్టణంలోని ఖబ్రస్థన్ లో స్టోర్ రూం నిర్మాణానికి పట్టణ ప్రగతి నిధులు 3 లక్షల రూపాయలు మంజూరు కాగా, మున్సిపల్ వైస్ చైర్మన్



బోయినపల్లి చంద్రశేఖర రావు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వం పట్టణ ప్రగతి లో ముస్లిం, క్రిస్టియన్ హిందూ స్మశానాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని. అందులో భాగంగా అన్ని వర్గాల స్మశానాలలో సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. మర్కాజి ఇంతే జామి పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దిన్ పాషా మాట్లాడుతూ. ఖబ్రస్థాన్ లో స్టోర్ రూం నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ, వార్డు కౌన్సిలర్ చెట్లపల్లి మీనా సుఖేందర్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.కె నవాబ్ ,జియా ఉల్ హక్, మహమ్మద్ షకీల్, సాదక్ హుస్సేన్, అబ్దుల్, నయీమ్, ఫారుక్, మసూద్, జక్కం బాబు, రెహమాన్, సామి ,ఇర్ఫాన్, ఇస్మాయిల్ ,అజార్, సలీం, మక్బూల్ , రిజ్వాన్, సిరాజ్, మెయిన్, షాకీర్, సల్మాన్, కరీం, మున్సిపల్ ఏఈ అరుణ్ కుమార్, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## పెంచిన కరెంటు (ఏసిడి)
# ఛార్జిలపై కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు

**మంత్రి గంగుల కాన్వాయ్ ఆడుకున్న కాంగ్రెస్ నాయకులు**

**హాజరైన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ....**

**తిమ్మాపూర్ జనవరి24 (ప్రజామంటలు) :** రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంటు (ఏసిడి)చార్జీలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. అదే సమయంలో అటు వైపు వచ్చిన మంత్రి గంగుల



కాన్వాయ్ అడ్డుకున్నారు. కవ్వంపల్లి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఏసీడి చార్జీలు వెంటనే తగ్గించాలని సామాన్య ప్రజలపై భారం మోపుతున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని తరిమికొట్టె రోజులు దగ్గర్లోనే ఉన్నాయి అన్నారు. ప్రభుత్వం విధ్యుత్ సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకపోవడం వల్ల ఆ బారాన్ని ప్రజలపై మోపడం సరైనది కాదన్నారు. ప్రభుత్వం వెంటనే ఏసిడి చార్జీలు తగ్గించే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్రివిక్రమ్ సినిమా ఆలస్యం

## పూజా హెగ్డేకు తీవ్ర నిరాశ



నిన్న మొన్నటి వరకు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్ ఎవరంటే టక్కున గుర్తొచ్చే పేరు పూజా హెగ్డే. దక్షిణాదిన అత్యధిక పారితోషికం అందుకుంటున్న జాబితాలో కూడా ఈ అమ్మడే టాప్. అయితే గతేడాది నుండి ఈ బ్యూటీకి ఏది కలిసి రావడం లేదు. 'రాధేశ్యామ్' మొదలుకొని 'సర్కస్' వరకు ప్రతీది డిజాస్టరే. దాంతో ఒకప్పుడు వరుస సినిమాలతో తీరక లేకుండా గడిపిన పూజాకు.. ఇప్పుడు ఒకట్రెండు సినిమాలు మాత్రమే చేతిలో ఉన్నాయి. అందులో మహేష్- త్రివిక్రమ్ కాంబోలో తెరకెక్కుతున్న సినిమా ఒకటి. పూజాహెగ్డే ఈ సినిమాపై బోలెడన్నీ ఆశలు పెట్టుకుంది. ఈ పాటికే సగం షూటింగ్ కంప్లీట్ చేసుకోవల్సిన సినిమా ఇంకా సెట్స్ పైకి వెళ్లలేదు. ఎప్పుడెప్పుడు ఈ సినిమా షూటింగ్ స్టార్ అవుతుందా అని వేయి కళ్లతో ఎదురు చూస్తుంది. అయితే త్రివిక్రమ్ ముందుగా అనుకున్న స్క్రిప్ట్ కాకుండా.. కొన్ని మార్పులు చేసి కొత్త స్క్రిప్ట్‌తో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడట. ఈ మార్పుల వల్ల పూజాకు అన్యాయం జరిగిందని సమాచారం. ఈ సినిమాలో ఇద్ధరు హీరోయిన్‌లు నటించనున్నారు. కాగా సెకండ్ హీరోయిన్‌గా శ్రీలీలను ఎంపిక చేశారు. ఇక పెళ్ళి సందడి, ధమాకా వంటి బ్యాక్ టు బ్యాక్ హిట్లతో శ్రీలీల రేంజ్ ఎక్కడికో వెళ్లిపోయింది. దాంతో శ్రీలీలకు విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగింది. శ్రీలీలను సెకండ్ హీరోయిన్‌గా చూడడానికి సిద్ధంగా లేరు. తెరపై ఆమెను స్పెషల్‌గా చూడాలనుకుంటున్నారు. అయితే ఇదే విషయంపై చిత్రబృందం చర్చలు జరుపుకొని శ్రీలీలకు ఎక్కువ సీన్‌లను ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. అంతేకాకుండా ఆ సినిమాలో మహేష్‌కు- శ్రీలీలకు మధ్య ఒక ఫోక్ సాంగ్‌ను ప్లాన్ చేస్తున్నారట. ఇటీవలే ధమాకాలో పల్సర్ బైక్ పాటకు వచ్చిన రెస్పాన్స్‌తో ఈ సినిమాలో కూడా అదే రేంజ్‌లో ఓ పాటను ఎ÷-లాన్ చేస్తున్నారు. మొదటి నుంచి ఈ సినిమాలో తన పాత్రకే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని భావించిన పూజాకు.. ఇప్పుడు మారిన స్క్రిప్ట్‌లో శ్రీలీలకి ఎక్కువ స్కోప్ ఉండటం చూసి ఫీలైపోతుందట. అయితే ఇప్పుడు వరుస వైఫల్యాలతో తానున్న పరిస్థితులల్లో దీని గురించి అడిగితే బాగుండదని తనలో తానే బాధపడుతుందట. నిజానికి త్రివిక్రమ్ సినిమాల్లో సెకండ్ హీరోయిన్‌కు అంతగా స్కోప్ ఉండదు. కానీ ఈ సారి సెకండ్ హీరోయిన్ పాత్రకే ఎక్కువ స్కోప్ ఉండటంతో శ్రీలీల ఫ్యాన్స్ తెగ సంబురపడి పోతున్నారు.

# బాలయ్యతో సినిమా చేస్తానన్న హరీష్ శంకర్

## హరీష్ కామెంట్స్‌పై నెటిజన్ల విమర్శలు





టాలీవుడ్ ఫిల్మ్ ఇండస్ట్రీలో వన్ ఆఫ్ ది మోస్ట్ ట్యాలెంటెడ్ డైరెక్టర్ హరీశ్ శంకర్. కమర్షియల్ డైరెక్టర్గా మంచి పేరుంది. మొదటి సినిమా రవితేజతో షాక్ మూవీ తీశాడు.అందులో కథ రవితేజ నటన బాగుందని విమర్శకుల నుండి ప్రశంసలు దక్కినప్పటికీ ఆ సినిమా అంతగా ఆడలేదు. తర్వాత మళ్లీ రవితేజతోనే తీసిన మిరపకాయ్ తో బ్లాక్ బాస్టర్ హిట్ కొట్టాడు హరీశ్ శంకర్. ఆ తర్వాత పవన్ కళ్యాణ్ తో తీసిన గబ్బర్ సింగ్ సూపర్ డూపర్ హిట్టుగా నిలిచింది. ఈ ఒక్క సినిమాతో హరీశ్ శంకర్ కు పెద్ద పేరు వచ్చింది. ఆ తర్వాత అల్లు అర్జున్ తో డీజే వరుణ్ తేజ్ తో గద్దల కొండ గణెలిష్ సినిమాలు తీసి మొస్తరు హిట్ కొట్టాడు. వరుణ్ తో సినిమా అప్పట్లో ఎప్పుడో 2019లో రిలీజైంది. అప్పటి నుండి హరీశ్ శంకర్ మూవీ ఏదీ పట్టాలెక్కలేదు. పవన్ కళ్యాణ్ తో ఉస్తాద్ భగత్ సింగ్ అనే సినిమా తీస్తున్నాడు. కానీ అదింకా ప్రీ ప్రొడక్షన్ వద్దే ఉంది. ఈ మధ్యలో ఏ సినిమాలు లేక ప్రీ రిలీజ్ ఫంక్షన్లు సక్సెస్ మీట్లకు పర్మినెంట్ గెస్టుగా మారిపోయాడని నెటిజన్లు విమర్శలు చేస్తున్నారు. తాజాగా వీర సింహారెడ్డి సక్సెస్ మీట్ లోనూ హరీశ్ శంకర్ పాల్గొన్నాడు. అయితే ఈ ఈవెంట్స్ లో మాట్లాడుతూ హరీశ్ శంకర్ అవకాశాల కోసం రిక్వెస్టులు చేస్తున్నాడు. ఇప్పుడు తాజాగా వీరసింహారెడ్డి సక్సెస్ మీట్ లోనూ అదే సీన్ రిపీట్ చేశాడు హరీశ్ శంకర్. బాలకృష్ణ గురించి మాట్లాడుతూ.. తనకు అవకాశం వస్తే బాలయ్య బాబును డైరెక్ట్ చేయాలని ఉందని చెప్పాడు. ఇప్పుడు హరీశ్ శంకర్ చేసిన కామెంట్లపై నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. ఏ ఈవెంట్ కు వెళ్లినా అక్కడ కనిపించిన హీరోలను డైరెక్ట్ చేసే అవకాశం ఇవ్వాలని అడగడం నిర్మాతలను ఒక్క ఛాన్స్ అంటూ రిక్వెస్ట్ చేసుకోవడంపై ఇటు నెటిజన్లు అటు ఆయన ఫ్యాన్స్ అసంతృప్తితో ఉన్నారు. సమ్మోహనం ప్రీరిలీజ్ ఈవెంట్ లో మహేష్ బాబును దర్బార్ ప్రీ రిలీజ్ ఈవెంట్లో రజినీ కాంత్ ను అలాగే విజయ్ దేవరకొండ రామ్ పోతినేనితో కలిసి పని చేయాలనుకుంటున్నానని వ్యాఖ్యలు చేశాడు.



# వెంకటేష్ సినిమాపై గ్లింప్స్

విక్టరీ వెంకటేష్ వరుస సినిమాలు తీస్తూ వెళ్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే అసురన్ రీమేక్ నారప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విక్టరీ వెంకటేష్.. ఆ సినిమాతో సూపర్ హిట్ అందుకున్నాడు. ఆ తరువాత ఆయన ఎఫ్ 3 అనే సినిమా కూడా చేశాడు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా కూడా సూపర్ హిట్ అయింది. ఇక విక్టరీ వెంకటేష్ కెరియర్ లో 75వ సినిమా కావడంతో భారీ ఎత్తున అంచనాలు ఉన్నాయి. వెంకటేశ్ హీరోగా రానున్న తర్వాతి చిత్రం శైలేశ్ కొలను దర్శకత్వం వహించనున్నాడు. నిహారిక ఎంటర్ టైన్ మెంట్స్ పై వెంకట్ బోయినపల్లి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా... వెంకటేశ్ తో చెయబోయే.. ప్రొడక్షన్ నెంబర్ 2 ప్రతిష్ఠాత్మకమైనదని సోమవారం నిహారిక ఎంట్టంల్గ÷న్ మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. 25న ఈ సినిమాకు సంబంధించి.. మరో ప్రకటన రానున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఈ సినిమా నుంచి గెట్ రెడీ ఫోక్స్ అంటూ ఓ పోస్టర్ రిలీజ్ చేసింది. ఆ పోస్టర్లో వెంకటేష్ ఫేస్ కనబడకుండా నిలబడి ఉన్నాడు. 25న ఉదయం 11 గంటల 7 నిమిషాలకు వీడియో గ్లింప్స్ ఉంటున్నట్లు ప్రకటించారు. దీన్ని చూసిన అభిమానులు... మరో సూపర్ హిట్ అని కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.ఇక గత ఏడాది విశ్వక్ సేన్ హీరోగా నటించిన ఓరి దేవుడా చిత్రంలో వెంకటేశ్ కీలకపాత్రలో కనిపించిన విషయం తెలిసిందే. వెంకటేశ్ తన 75వ సినిమా కావడంతో అన్ని సెట్ చేసుకుని హిట్ కొట్టాలని చూస్తున్నారని సమాచారం. ఓ వైపు ఫ్యామిలీ ఆడియేన్స్ కూడా వెంకీమామ సినిమా కోసం వెయిట్ చేస్తున్నారు. శ్యామ్ సింగరాయ్ తర్వాత ప్రొడక్షన్ నంబర్ 2గా వెంకటేశ్ తో రాబోతున్న కొత్త సినిమాను నిహారిక ఎంట్టంల్గ÷న్ మెంట్ నిర్మాణం చేస్తోంది. ఈ మేరకు అఫీషియల్ ఖాతాలో ట్వీట్ కూడా చేసింది. ఇక శైలేశ్ కొలను ఇటీవల హిట్ సినిమాల సిరిస్తో హిట్లు అందుకున్న విషయం తెలిసిందే. మరి ఆయన వెంకటేశ్తో కలిసి మరో హిట్ మూవీ తీస్తాడో లేదో చూడాలి.

# బాలయ్య అభిమానులకు వీరసింహారెడ్డి ఊపు

ప్రస్తుతం బాలయ్య అభిమానులున్నంత ఖుషీలో ఏ హీరో అభిమాని లేడు. 'అఖండ'తో తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకున్న బాలయ్య.. అదే ఊపులో సంక్రాంతికి 'వీరసింహా రెడ్డి'తో వచ్చి సంచలన విజయం సాధించాడు. ఇలా బ్యాక్ టు బ్యాక్ రెండు సినిమాలు భారీ విజయాలు సాధించడంతో నందమూరి అభిమానులు సంబురాలు చేసుకుంటున్నారు. గోపిచంద్ మలినేని దర్శకత్వం వహించిన వీరసింహా రెడ్డి సంక్రాంతి కానుకగా రిలీజై డివైడ్ టాక్ తెచ్చుకుంది. అలాగే కలెక్షన్‌లలో కూడా వేట కొనసాగించింది. తొలిరోజే రూ.50 కోట్లకు పైగా గ్రాస్‌ను కలెక్ట్ చేసి బాలయ్య కెరీర్‌లో అత్యధిక ఓపెనింగ్స్ రాబట్టిన సినిమాగా నిలిచింది. అయితే 'వాల్తేరు వీరయ్య' రాకతో కలెక్షన్‌లలో తీవ్రంగా మార్పులు వచ్చాయి. రెండో రోజు కేవలం రూ.8 కోట్లు మాత్రమే కలెక్ట్ చేసింది. ఇక రోజు రోజుకు కలెక్షన్‌లు తగ్గుతూనే వచ్చాయి. ఒకనొక దశలో అసలు ఈ సినిమా బ్రేక్ ఈవెన్ సాధిస్తుందా అని అందరూ అనుకున్నారు. కానీ అక్కడుంది బాలయ్య. టాక్ ఎలా ఉన్నా కలెక్షన్‌ల వేట మాత్రం కొనసాగించాడు. ఐదవ రోజు నుండి మళ్ళీ కలెక్షన్‌లు పుంజుకున్నాయి. కాగా తాజాగా ఈ చిత్రం బ్రేక్ ఈవెన్ కంప్లీట్ చేసింది. ఐతే ఈ వారం పఠాన్‌తో పాటు హంట్ మూవీ రిలీజ్ కానుంది. ఈ రెండు సినిమాలపై మంచి అంచనాలే ఉన్నాయి. దాంతో వీరసింహకు థియేటర్‌ల కొత్త తప్పదు. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమాలో బాలయ్యకు జోడీగా శృతిహాసన్, హనీ రోజ్‌లు నటించారు. వరలక్ష్మీ శరత్‌కుమార్ కీలకపాత్ర పోషించింది. కన్నడ నటుడు దునియావిజయ్ ప్రతినాయకుడిగా నటించాడు. బాలయ్య ద్రిపాత్రాభినయం చేసిన ఈ సినిమాను మైత్రీ సంస్త నిర్మించింది.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com